## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 105 | బుధవారం, జూలై 17, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2






# డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం

**డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు క్షేత్రస్థాయిలో ఉండాలి: ముఖ్యమంత్రి**

**త్వరలో నేను పర్యటిస్తా: డీజీపీ.. డ్రైవ్ ఆన్ డ్రగ్స్‌ను నిర్వహించాలి**

**రాత్రిళ్లు ఫుడ్ కోర్టులు నిర్వహించేవారిని ఇబ్బంది పెట్టొద్దు**

**కమిషనర్లు, ఎస్పీల భేటీలో సీఎం రేవంత్**

డ్రగ్స్, సైబర్ నేరాల విషయంలో ఉక్కుపాదం మోపాలని పోలీస్ శాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భద్రతపై ప్రజలకు భరోసా కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, అవసరమైతే డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు క్షేత్ర స్థాయి (ఫిజికల్ పోలీసింగ్)లో ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్ కళ్లెదుటే ఉన్నాడనేలా రహదారులపై కనిపించాలని సూచించారు.

హైదరాబాద్, జూలై 16 : డ్రగ్స్, సైబర్ నేరాల విషయంలో ఉక్కుపాదం మోపాలని పోలీస్ శాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భద్రతపై ప్రజలకు భరోసా కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, అవసరమైతే డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు క్షేత్ర స్థాయి (ఫిజికల్ పోలీసింగ్)లో ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్ కళ్లెదుటే ఉన్నాడనేలా రహదారులపై కనిపించాలని సూచించారు. కమిషనర్లు, ఎస్పీలు తమ పరిధిలోని స్టేషన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, క్రమంతప్పకుండా సమీక్ష నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, డ్రగ్స్ కట్టడి ఎజెండాగా డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో పాటు కమిషనర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక సూచనలు చేశారు. హైదరాబాద్‌లో కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాల

(మిగతా 2వ పేజీలో)



# రేషన్‌కార్డు లేకపోయినా రుణమాఫీ

**వ్యవసాయ మంత్రి తుమ్మల స్పష్టీకరణ**

**కుటుంబాల గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రాతిపదిక**

**రేషన్‌కార్డు లేని రుణ ఖాతాలు 6 లక్షలు ఉన్నాయి**

హైదరాబాద్: రేషన్‌కార్డు లేకపోయినా బ్యాంకుల నుంచి స్వల్పకాలిక పంట రుణాలు తీసుకున్న కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. రేషన్‌కార్డు కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమేనని చెప్పారు. ఈ నెల 18న సీఎం రేవంత్‌రెడ్డి 11.50 లక్షల మందికి సంబంధించిన లక్షలోపు రుణాలు దాదాపు రూ.6,800 కోట్లు ఒకేసారి మాఫీ చేస్తారని తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'రుణమాఫీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన మార్గదర్శకాలనే పాటించాలని నిర్ణయించాం. కుటుంబంలో ఎంతమంది సభ్యులున్నారని

(మిగతా 2వ పేజీలో)



## ఆంధ్ర ఆర్థిక పునరుజ్జీవానికి
# సమగ్ర ప్రణాళిక!

**అమిత్ షాతో ఢిల్లీలో చంద్రబాబు భేటీ**

న్యూఢిల్లీ, జూలై 16 : కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం రాత్రి ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించేందుకు కేంద్రం, రాష్ట్రం అనుసరించాల్సిన ప్రణాళిక సహా అనేక అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాత్రి 9.30 గంటల నుంచి 10.30 వరకు జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి తమ ప్రభుత్వ ప్రాథమ్యాలు, ప్రాధాన్యాలను షా దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించి పొందుపరచాల్సిన అంశాలతో పాటు తక్షణం అవసరమైన నిధులు, మంజూరు చేయాల్సిన ప్రాజెక్టుల గురించి ప్రస్తావించినట్లు సమాచారం. రాష్ట్ర దుర్భర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ నిర్ణయాలతో పరిస్థితులు ఎంత దిగజారాయో వివరించారు. జగన్ పాలనలో ఆర్థిక అసమర్థత, ఆర్థిక నిర్వహణలో తీవ్ర వైఫల్యం, విచ్చలవిడి అవినీతి వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని

(మిగతా 2వ పేజీలో)

## ఆ పిల్లల చదువు
# బాధ్యత నాదే

**ప్రేమోన్మాది చేతిలో తల్లిదండ్రుల్ని కోల్పోయినవారికి కేటీఆర్ భరోసా**



2లో



2లో

## 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీపై అధికారులతో చర్చించిన మంత్రి నారా లోకేశ్

**ఉన్నత విద్యపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమీక్ష**

**న్యాయపరమైన చిక్కులు తొలగించి పోస్టుల భర్తీకి చర్యలు: లోకేశ్**

**పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని స్పష్టీకరణ**

## తీహార్ జైల్లో కవితకు అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

**100 రోజులకు పైగా తీహార్ జైల్లో ఉంటున్న కవిత**

**అస్వస్థతకు గురి కావడంతో దీన్ దయాళ్ ఆసుపత్రికి తరలింపు**

**దీన్ దయాల్ ఆసుపత్రిలో కవితకు చికిత్స**



2లో

# డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం



నేపథ్యంలో శాంతిభద్రతలపై దృష్టిసారించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు డ్రైవ్ ఆన్ డ్రగ్స్ కూడా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు, పోలీసులకు మధ్య వారధిగా ఉండేందుకు స్టేషన్ల పరిధిలో శాంతి కమిటీలను పునరుద్ధరించాని.. బాధితుల పట్ల మాత్రమే స్నేహంగా ఉండాలని, నేరగాళ్లతో కాదన్నారు. రాత్రి వేళల్లో ఫుడ్ కోర్టులు నిర్వహించేవారిని ఆంక్షల పేరుతో ఇబ్బంది పెట్టొద్దని కోరారు. ఐటీ రంగంలో వారు రాత్రి వేళల్లో పని చేయాల్సి ఉంటుందని.. ఈ విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. కాగా, గతంతో పోలిస్తే ఈ సంవత్సరం నేరాలు తగ్గాయని అధికారులు సీఎంకు వివరించారు. ఇదే వివరాలను గణాంకాలతో మీడియాకు వెల్లడించాలని సీఎం ఆదేశించారు.

**విదేశీయులపై దృష్టిపెట్టండి**

డ్రగ్స్ కేసుల్లో విదేశీయుల ప్రమేయం నేపథ్యంలో.. వారు ఏ పని మీద వస్తున్నారు? ఏం చేస్తున్నారనేదానిపై దృష్టిసారించాలని సీఎం నిర్దేశించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్ బానిసలు, వాడకందారులను డీ అడిక్షన్ కేంద్రాల్లో ఉంచాలని, అందుకోసం చర్లపల్లి జైల్‌ను వినియోగించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్ శాఖ సమన్వయంతో కదలాలన్నారు. మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అన్ని విభాగాలు కదలాని పేర్కొన్నారు. కాగా, కొల్లాపూర్ బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి హత్య కేసు దర్యాప్తునకు సిట్‌ను ఏర్పాటు చేయాలని డీజీపీ జితేందర్‌ను సీఎం ఆదేశించారు. తనపై ఆరోపణలు వచ్చినందున సిట్ వేయాలని డీజీపీకి లేఖ రాసినట్లు మంత్రి జూపల్లి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కేసును వీలైనంత త్వరగా పరిష్కరించి నిందితులను పట్టుకోవాలని డీజీపీని సీఎం ఆదేశించారు. నకిలీ విత్తనాలు, ఎరువుల తయారీ, విక్రయంపై ఉక్కుపాదం మోపాలని కమిషనర్లు, ఎస్పీలకు స్పష్టం చేశారు.

# 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీపై అధికారులతో చర్చించిన మంత్రి నారా లోకేశ్

**ఉన్నత విద్యపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమీక్ష**

**న్యాయపరమైన చిక్కులు తొలగించి పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలన్న లోకేశ్**

**పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని స్పష్టీకరణ**

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు ఉన్నత విద్య అంశంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీ అంశంపై నేటి సమీక్ష సమావేశంలో చర్చించారు. న్యాయపరమైన చిక్కులు తొలగించి పోస్టుల భర్తీకి కసరత్తులు చేపట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలని పేర్కొన్నారు. ఇక విద్యా దీవెన, వసతి దీవెన స్థానంలో పాత విధానం అమలు చేస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కు విధివిధానాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. గత ప్రభుత్వం రూ.3,480 కోట్ల మేర బకాయిలు ఇవ్వలేదని ఆరోపించారు. విద్యార్థుల సర్టిఫికెట్లు ఆయా సంస్థల్లో ఉండిపోయాయని వెల్లడించారు. గత ప్రభుత్వ విధానాలతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు తగ్గడంపై మంత్రి నారా లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. కాలేజీల్లో డ్రగ్స్ అరికట్టేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని, అందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారుల నియామకాన్ని పరిశీలించాలని అధికారులకు స్పష్టం చేశారు. డ్రగ్స్ పై చైతన్యం కలిగించేందుకు స్వచ్ఛంద సంస్థల సాయం తీసుకోవాలని అన్నారు.





# నేడు కాంగ్రెస్ కీలక భేటీ

**రైతు రుణమాఫీపై పార్టీ పరంగా అనుసరించాల్సిన వైఖరిపై చర్చ**

హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేడు కీలక భేటీ నిర్వహించనుంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రజాభవన్ వేదికగా జరగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు హాజరు కానున్నారు. ఈ మేరకు సమావేశానికి రావాలంటూ గాంధీభవన్ నుంచి నేతలందరికీ సమాచారం పంపారు. ఈ సమావేశంలో రైతు రుణమాఫీపైనే ప్రధానంగా చర్చించనున్నట్టు తెలుస్తోంది. పంద్రాగస్టు లోపు రైతులకు రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్ హామీ అమలు కానున్న నేపథ్యంలో పార్టీ పరంగా అనుసరించాల్సిన వైఖరిపై ఈ సమావేశంలో చర్చిస్తారని, రుణమాఫీ సందర్భంగా రైతుల సమక్షంలో నిర్వహించాల్సిన సంబురాలకు సంబంధించిన కార్యాచరణ గురించి సమావేశం పిలుపునిస్తుందని గాన్యీభవన్ వర్గాలు వెల్లడించాయి. ఇటీవలి రాజకీయ పరిణామాలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, రైతు భరోసా అమలు, విద్యుత్ ఒప్పందాలపై ఏర్పాటు చేసిన కమిషన్ విషయంలో సుప్రీం ఆదేశాల పర్యవసానాలు తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు

## రేవంత్‌పై ఓడిన అభ్యర్థిని వేదిక మీద కూర్చోబెడతారా?.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో తమపై ఓడిన కాంగ్రెస్ అభ్యర్థులకు అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. మంగళవారం స్పీకర్ ప్రసాద్‌కుమార్‌తో భేటీ తర్వాత అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆరునెలలుగా ప్రొటోకాల్ ఉల్లంఘిస్తూ తనపై పోటీచేసి ఓడిన కాంగ్రెస్ అభ్యర్థితో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా బీఆర్ఎస్ తరపున ఓడిన అభ్యర్థులను వేదిక మీదకు పిలవాలన్నారు. సీఎం రేవంత్ కూడా కొడంగల్‌లో ఓడిన బీఆర్ఎస్ అభ్యర్థిని వేదిక మీద కూర్చోబెట్టాలని చెప్పారు. హుజూరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, ఆసిఫాబాద్, మహేశ్వరం తదితర నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై పోలీసులు కేసులు పెడుతున్నారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

**ఎర్రబుగ్గలు వేసుకొని తిరుగుతున్నారు: సునీతా లక్ష్మారెడ్డి**

ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యేలను కాదని, కాంగ్రెస్ నాయకులను అతిథులుగా పిలుస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులు వాహనాలపై ఎర్రబుగ్గలు వేసుకొని తిరుగుతున్నారని, స్పీకర్‌కు తెలియకుండా ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు.

**అసెంబ్లీకి కూడా అనుమతించండి : పద్మారావుగౌడ్**

తమపై ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులను ప్రభుత్వ కార్యక్రమాలకు అనుమతి ఇస్తున్నారని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులను కూడా శాసనసభకు అనుమతించాలని స్పీకర్‌కు సూచించానని చెప్పారు. ప్రొటోకాల్ ఉల్లంఘనలు ఇలాగే కొనసాగితే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు.



# రేషన్‌కార్డు లేకపోయినా రుణమాఫీ

నిర్ధారించేందుకు రేషన్‌కార్డు ఒక్కటే ప్రామాణికం. ఒక కుటుంబంలో ఎంతమంది వ్యవసాయ రుణాలు తీసుకున్నారో గుర్తించేందుకే ఇది తప్పనిసరి. రేషన్‌కార్డులు లేని రుణ ఖాతాలు 6 లక్షల వరకు ఉన్నాయి. ఇలాంటి రైతుల ఇళ్లకు అధికారులు వెళ్లి పరిశీలించిన తర్వాత అర్హులను ఎంపిక చేసి రుణమాఫీ చేస్తారు. రేషన్‌కార్డులు లేనివారికి రుణమాఫీ జరగదని చేస్తున్న ప్రచారం తప్పు.రేషన్‌కార్డు లేకున్నా రుణమాఫీ జరుగుతుంది..'అని తుమ్మల వివరణ ఇచ్చారు.

# ఆంధ్ర ఆర్థిక పునరుజ్జీవానికి సమగ్ర ప్రణాళిక!

అమిత్ షాకు చెప్పినట్లు ఆ తర్వాత చంద్రబాబు విలేకరులకు తెలిపారు. ఎన్డీయేకి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడినపెట్టేందుకు, ఎకానమీ కోలుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికను రూపొందిస్తాయని చెప్పారు. 2019-24 మధ్య అలవిమాలిన విధంగా పెరిగిపోయిన రుణాలు, తద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదుపు తప్పడంపై తాను నాలుగు శ్వేతపత్రాలను విడుదల చేశానని తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు టీడీపీ ఎంపీలతో చర్చించారు. బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు మంత్రులతో భేటీ అయ్యే అవకాశాలున్నాయి.



# తీహార్ జైల్లో కవితకు అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

**100 రోజులకు పైగా తీహార్ జైల్లో ఉంటున్న కవిత**

**అస్వస్థతకు గురి కావడంతో దీన్ దయాళ్ ఆసుపత్రికి తరలింపు**

**దీన్ దయాల్ ఆసుపత్రిలో కవితకు చికిత్స**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. జైల్లో ఆమె అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను జైలు నుంచి దీన్ దయాళ్ ఆసుపత్రికి వైద్య చికిత్స నిమిత్తం తరలించి, చికిత్స చేస్తున్నారు. తీహార్ జైల్లో కవిత 100 రోజులకు పైగా ఉంటున్నారు. కవిత అస్వస్థతకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆమె తీవ్ర జ్వరంతో బాధ పడుతున్నట్టు సమాచారం. లిక్కర్ కేసులో కవిత మార్చి 15న అరెస్ట్ అయ్యారు.



# ఆ పిల్లల చదువు బాధ్యత నాదే

**ప్రేమోన్మాది చేతిలో తల్లిదండ్రుల్ని కోల్పోయినవారికి కేటీఆర్ భరోసా**

చెన్నారావుపేట: వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం 16 చింతల్ తండాలో ప్రేమోన్మాది దాడిలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. నిందితుడు నాగరాజు దాడిలో తల్లిదండ్రులు శ్రీనివాస్, సుగుణలు చనిపోవడంతో పిల్లలు దీపిక, మదన్‌లు అనాథలయ్యారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నలు మంగళవారం హైదరాబాద్‌లోని కేటీఆర్ వద్దకు పిల్లలను తీసుకెళ్లారు. వారితో మాట్లాడిన కేటీఆర్ జరిగిన విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అనాథ పిల్లల చదువు బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. సుగుణ బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్త, గ్రామ పంచాయతీలో వార్డు సభ్యురాలు కావడంతో పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థికసాయం అందించనున్నట్లు తెలిపారు. కుటుంబానికి భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు నాగరాజుకు కఠినశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సీఎంను కేటీఆర్ కోరినట్లు చెప్పారు.



## దశాబ్ది బోనాల ఉత్సవాలు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జూలై 16కూకట్ పల్లి నియజకవర్గం పరిధిలో ఉన్న అమ్మవారి ఆలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మియపూర్ డివిజన్ మయూరినగర్ లోని ధ్యాన మారుతి మందిరంలో నిర్వహించడం జరుగింది. ముఖ్యాతిధిలుగా వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , మరియు మియపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేలా పండుగలను నిర్వహించుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు బోనాల ఉత్సవాలు జరుపుకొనేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. దశాబ్ది బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కంటే ఎక్కువ ఫండ్ ను అందించడం మంచి విషయం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.మైదానంలో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు.భువనగిరిని అంతా పచ్చదనంగా చూయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,స్థానిక కౌన్సిలర్లు, అదనపు కలెక్టర్ గంగాధర్,మున్సిపల్ చైర్మన్ రామానుజుల రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నాం:ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు రైతులను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం సరికాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,వలి గొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ పాల్గొన్నారు.



## ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తం గా ఉండాలి

### తాడువాయి మెడికల్ క్యాంప్ ని సందర్శించిన తహసీల్దార్ ఆంజనేయులు

జనసముద్రం ప్రతినిధి మునగాల జులై 16 మునగాల: తాడువాయి గ్రామం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను సందర్శ చించి న మునగాల తహసిల్దార్ ఆంజనేయులు గ్రామం లో పారిశుధ్య కార్యక్రమం ఏర్పాటు గురించి, పలు సూచనలు చేయటం జరిగింది వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఇండ్లలాలో మురుగు నీరు, నిల్వ లేకుండా, వీదుల లో గేదెలను కట్టివేయటం, మానుకోవాలి, దోమలు నివారణకోసం వీదులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగింది, ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తం గా ఉండాలి అని సూచన చేయటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ శ్రీశైలం డాక్టర్ వైష్ణవి వైద్య సిబ్బంది లింగం రామకృష్ణ శారద శ్రీనివాస్ లింగయ్య ఏఎన్ఎంలు సుచరిత మమత ఆశ వర్కర్లు గ్రామ కార్యదర్శి అప్పగాన్ని సతీష్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్ లపై అవగాహన అవసరం

## -టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జూలై 16 మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోందిత్వరలో ఆరోగ్య కార్డులు విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విది విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం



చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

### టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనతోనే ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి సాధ్యం

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి జులై 17 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామంలో గ్రామాల్లో నూతన పరిశ్రమల స్థాపనతోనే ఉద్యోగ అవకాశాలు అభివృద్ధి సాధ్యపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగు పెల్లి శివారులో గల సుమారు 120 ఎకరాల ప్రభుత్వ భూమిని ,పరిశీలించారు.ఈ సందర్భంగా.... తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మాట్లాడుతూ.... ప్రభుత్వ భూమి పక్కనే నీటి సదుపాయం కోసం రుద్రమ చెరువు ఉండడం, పక్కనే జాతీయ రహదారి కూడా అనుకోవడం నూతన పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు లభిస్తుందని అన్నారు. దీనితో ఈ ప్రాంతం అనుగుణంగా ఉంటున్నట్లు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వివరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రితో మాట్లాడి, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగులకు మంచి అవకాశం లభించినట్లు తెలిపారు. తుంగతుర్తి లో డిగ్రీ కాలేజ్, తిరుమలగిరిలో జూనియర్ కాలేజీ మోత్కూరులో బస్సు డిపో, డిగ్రీ కాలేజీలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. రుద్రమ చెరువు రిజర్వాయర్ కోసం జిల్లా మంత్రి ఉత్త కుమార్ రెడ్డితో మాట్లాడినట్లు పేర్కొన్నారు. రానున్న సంస్థ కథ ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు ఐకమత్యంతో పనిచేసే అధిక స్థానాలు గెలుపొందించుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో...... స్థానిక తహశీల్దార్ కంఠమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి సత్యనారాయణ నల్లు రామచంద్రారెడ్డి దాయం ఝాన్సీ రెడ్డి పెద్ద బోయిన అజయ్, కొండారాజు, వీరబోయిన రాములు యాదవ్, చింతకుంట్ల వెంకన్న తప్పట్ల శంకర్, శోభన్ బాబు, బొల్లం సైదులు, భాష బోయిన వెంకన్న ,మల్లేష్ నేత, స్వర్గం మల్లయ్య, మధు నాయక్, బొంకూరి నాగయ్య ,బొంకూర్ రంజిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన డాక్టర్ సుచిత

తుంగతుర్తి ప్రతినిధి జులై 16 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం నేరేడు, మామిడి, సపోటా, ఆయిల్ పామ్ తోటలను ఫల పరిశోధన స్థానం సంగారెడ్డి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర సందర్శించడం జరిగింది. కొంకన్ బహడోలి అనే నేరేడు రకంలో పండ్ల దిగుబడిని పెంచడానికి తీసుకోవలసిన ప్రూనింగ్ చర్యలు, రింగింగ్ టెక్నిక్ విధానం, సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం వివరించడం జరిగింది. రింగింగ్ పద్ధతిని పూత రావడానికి మూడు నెలలు ముందుగా సెప్టెంబర్ నెలలో మూడవ కొమ్మపైన రింగింగ్ పద్ధతిని ఆచరించాలని చెప్పారు. రింగింగ్ చేసిన 15 రోజుల వరకు నత్రజని ఎరువులను వేయరాదు. ప్రతి చెట్టుకి గాలి, వెలుతురు సమానంగా అందేలా గొడుగు కొమ్మను, బాగా అల్లుకుపోయిన కొమ్మలను జులై నెలలో ప్రూనింగ్ చేసుకోవాలి. పూత బాగా రావడానికి రింగింగ్ పద్ధతి తో పాటు లైట్ ప్రూనింగ్ చేసుకోవాలి. నిటారుగా పెరిగే నీటి కొమ్మలను తొలగించాలి చెట్టుకి 50 కిలోల పశువుల ఎరువు వేయాలి. మామిడిలో అధిక పూత రావడానికి ఆగస్టు నెలలో టిప్ ప్రూనింగ్ చేసుకోవాలి. లేత ఆకులు వస్తున్న దశలో సూక్ష్మ పోషకాలు మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పూత పిందె సమయంలో పొటాష్ ఎరువులు వాడుకోవాలి.ఆయిల్ పాములో సమతుల ఎరువుల యాజమాన్యాన్ని ఆచరించాలి. కొమ్ము



పురుగు నివారణకు బకెట్ ట్రాప్స్ ఎకరానికి రెండు చొప్పున ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి నెల రోజులకు ఒకసారి లామ్డా సైహలోత్రిన్ 1 ఎం.ఎల్ మరియు భావిస్టిన్ ఒక గ్రా లీటర్ నీటి కలిపి ఆయిల్ ఫామ్ మొవ్వ బాగా తడిచేలాగా పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో....., జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి స్రవంతి, సూర్యాపేట సాంకేతిక ఉద్యాన అధికారి కే జగన్, రైతులు రామ్మూర్తి పాల్గొన్నారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులపై ఉక్కు పాదం మోపుతాం

### ఎస్సై సాయి కుమార్ హెచ్చరిక

కామేపల్లి జనసముద్రం జులై 16:గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతామని కామేపల్లి ఎస్సై సాయికుమార్ హెచ్చరించారు. ఇటీవల ఈ స్టేషన్ లో ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో డ్రగ్స్, గుట్కా, గంజాయి, లాంటివి అమ్మిన తీసుకున్న ఉపేక్షించే లేదని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట కూడా నిషేధమని అన్నారు. అయినా పోలీసుల మాటను పెడచెవిన పెట్టిన వారిని కఠినంగా శిక్షిస్తామని వెల్లడించారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, రాజకీయ పార్టీల నేతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో శాంతిభద్రతలకు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో పంచాయతీలు నిర్వహించి సెటిల్మెంట్ చేసే వారి పై చర్యలు తప్పని ఒక ప్రశ్నకు సమాధానం గా చెప్పారు. భూ సమస్యలు ఉన్నవారు స్థానిక రెవెన్యూ అధికారులు లేదా కోర్టుల పరిధిలో పరిష్కరించుకోవాలని దాన్ని బూచిగా చూపి ఘర్షణలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.ఏ సమస్య ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని దళారులను నమ్మొద్దని ఆయన ప్రజలను కోరారు.



## రుణమాఫీ నీ ఎలాంటి షరతులు లేకుండా అందరికీ వర్తింపజేయాలి

### మునగాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాదెళ్ల గోపాలరావు

జన సముద్రం ప్రతినిధి మునగాల జులై 16

2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలోని రైతులందరికీ రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఎలాంటి షరతులు లేకుండా అందరికీ వర్తింపజేయాలి అదేవిధంగా రేషన్ కార్డు ఆధార్ కార్డు లాంటి ప్రధానమంత్రి కిసాన్ యోజన లాంటి నిబంధనలను పెట్టి కొంతమందికి రుణమాఫీ చేయకుండా తప్పించుకోవడం సరైన విధానం కాదు ఇది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీకి విరుద్ధంగా ఉంది అలా నియమాలు పెడితే గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏమీ ఉండదు వారికి పట్టినగతే మీకు పడుతుంది కావున ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మారుతుందో లేఖ రైతు పక్షపాతి ప్రభుత్వం గా ఉంటుందో నిర్ణయించుకునే దిశగా పాలకులు ఆలోచన చేయాలి అదేవిధంగా రైతు భరోసాని కూడా వీలైనంత త్వరగా రైతులందరికీ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి లేకపోతే ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రభావం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చవి చూడవలసి ఉంటుందని విలేకరుల సమావేశంలో మునగాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాదెళ్ల గోపాలరావు తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు



## ఆకుపాముల గ్రామంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

జనసముద్రం ప్రతినిధి మునగాల డిసెంబర్ 16
మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో మంగళవారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమం జరిగినది ఈ సందర్భంగా కోదాడ డివిజన్ ఉద్యానవనాధికారి రవి నాయక్ మాట్లాడుతూ.. మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు చేపట్టి రైతులు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ యాదగిరిజిల్లా మేనేజర్ హరీష్,ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ , గ్రామ మాజీ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో స్కూలు ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి జనసముద్రం:భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమములో శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిజిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ గంగాధర్ చైర్ పర్సన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , తంగాలపల్లి రవికుమార్ , పిట్టల బాలరాజ్ ,సోమయ్య దేవరకొండ నరసింహ చారి , రాఘవేంద్ర, ప్రేమ్ కుమార్, పాల్గొని మొక్కలు నాటి ఈ యొక్క మహత్కార్యానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత కూడ తీసుకొని పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని, అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థి కూడా తమ వంతు బాధ్యతగా ప్రతి ఇంట్లో కనీసం మూడు లేదా నాలుగు మొక్కలను నాటాలని అందుకు కావాల్సిన మొక్కలను పురపాలక సంఘం నుండి అందించబడతాయని వాటి యొక్క సంరక్షణ బాధ్యతలను కూడా వారి కుటుంబ సభ్యులు మరియు నాయకులు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం వారు చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. రామాంజున రెడ్డి వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, నాయకులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వినతి పత్రం ఇస్తున్న వాకర్స్ క్రీడాకారులు..

## ఓపెన్ జిమ్ విద్యుదీపాలు క్రీడాకారులకు ట్రాక్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే కుంభంకు వినతి సమర్పించిన వాకర్స్, క్రీడాకారులు

యదద్రి భువనగిరిప్రతినిధిః జులై 16 (జన సముద్రం):–భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం భువనగిరి శాసనసభ్యులు కుంభ%శీ%అనిల్ కుమార్ రెడ్డికి వాకర్స్ , క్రీడాకారులు వినతి పత్రం సమర్పించారు. ఓపెన్ జిమ్ విద్యుత్ దీపాలు ప్రహరీ గోడ వాకర్స్ కోసం ట్రాక్ క్రీడాకారులకు ట్రాక్ తో పాటు మరుగుదొడ్లు ప్రహరీ గోడ నిర్మించాలని వారు వినతిలో కోరారు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి మిగతావి విడుతలవారీగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి రవికుమార్ బర్రె జహంగీర్ పిట్టల బాలరాజ్ సందిల్ల బాలరాజ్ నీలం రమేష్ సామల భాస్కర్ కుక్కదువు సోమయ్య చిన్నగారి బలరాం కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ప్రిన్సిపాల్ కి సన్మానం

ఎల్కతుర్తి జులై 16 జనసముద్రం న్యూస్ : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి కేంద్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టినటువంటి హేమలతను ఎల్కతుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు అంబాల మహేష్ ఆధ్వర్యంలో చిరు సన్మానంతో సత్కరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హేమలత మాట్లాడుతూ ఎంతో బాధ్యతతో కూడినటువంటి హోదాలో ఉన్నాను కాబట్టి పాఠశాలలో ఉండేటువంటి పిల్లల యొక్క విద్యలో మరియు వారి ఆరోగ్యపరంగా ఆహారంలో ఎటువంటి రాజి లేకుండా నాణ్యతతో కూడుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ మరియు పేరెంట్ కమిటీ సభ్యులు గొర్రె కుమార్ స్వామి చల్లూరి వేణు మారపాక రవీందర్ రాముల సదానందం భాస్కర్, కదారి అశోక్ జగన్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్ లపై అవగాహన అవసరం

**-టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ**

**మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోంది**

**త్వరలో ఆరోగ్య కార్డులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**



జనసముద్రం న్యూస్ జూలై 16:ప్రతినిధివిలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విది విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్ బస్సు ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

జన సముద్రం: యాదాద్రిభువనగిరి జిల్లా ప్రతినిధిఃయాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటించారు.తుర్కపల్లి మండలం బద్దు తండ గ్రామంలో వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు.అనంతరం సిత్లా పండుగ సందర్భంగా బంజారాలతో కలసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారూ.ఆతర్వాత తిరుమలపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కలన్నిటిని ప్రతి ఒక్కరూ సంరక్షించాలని కోరారు.అనంతరం గంధమల్ల గ్రామంలో గంధమల్ల నుండి భువనగిరి వరకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించి ప్రారంభించారు.ఆ తర్వాత కొద్దిదూరం వరకు ప్రయాణించారు. అంతకుముందు వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన నీటిని తాగాలని ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.




## కార్మెల్ కాన్వెంట్ హై స్కూలు లో కార్మెల్ డే పండుగ వేడుకలు

ఎల్కతుర్తి జులై 16 జనసముద్రం న్యూస్: ఎల్కతుర్తి మండల కేంద్రంలో కార్మెలు కాన్వెంట్ హై స్కూల్ పాఠశాలలో కార్మెల్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలస్తీనాలో కార్మెల్ అనే కొండ పైన దేవమాత ప్రత్యక్షమై సైమన్ స్టాక్ కు 16వ పవ్యతరం స్కాపులర్ ఇచ్చినందుకు గాను కార్మెల్ సంస్థకు చెందినందు వలన ఈ రోజును ఒక పండుగలాగ విద్యార్థుల చేత ఆటపాటలతో డాన్సులతో ఘనంగా జరుపుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి విచారణ గురువు ఫాదర్ జాన్ పాల్ రెడ్డి పాఠశాల ప్రధానోపాద్యాయులు సిస్టర్ అస్పెల్ సిస్టర్ వినీత్ర, సిస్టర్ అర్చన, సిస్టర్ దివ్య మరియు పాఠశాల బృందం పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు




## నూతన ఎస్ ఐ నరేష్ కు సన్మానించిన యావ నాయకులు.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జన సముద్రం ప్రతినిధి:- కథనం 16జులై. ఝరసంగం:-చీరాగ్పల్లి గా ఎస్ఐ గా విధులు నిర్వహించిన నరేష్ బదిలి పై ఝరాసంగం పోలీస్ స్టేషన్ కి విచ్చేసినందుకు మండలం పరిధిలో కప్పాడ్ గ్రామ యావ నాయకులు ప్రవీణ్ పాటిల్, శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఝరసంగం నూతన ఎస్సైగా విజయవంతంగా విధులు నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ముజీబ్, ప్రేమ్ కుమార్, సంగమేశ్వర్, రవి, యూసఫ్, యువనాయకులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ మార్గదర్శకాలు పై ప్రభుత్వం పునరాలోచన ఆలోచన చెయ్యాలి

**సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ**



జనసముద్రం ప్రతినిధి మునగాల జూలై 16 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.ఎన్నికల ముందు. ఇచ్చిన రైతు రుణమాఫీ. ఎలాంటి ఆంక్షలు లేకుండా. అర్హత గల ప్రతి రైతుకు. రెండు లక్షల రుణమాఫీ చేయాలని. మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులుడాక్టర్ వేమూరి సత్యనారాయణ. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతు రుణమాఫీపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల వల్ల చాలామంది రైతులు నష్టపోయే అవకాశం ఉందని. ఎన్నికల ముందు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే డిసెంబర్ 9వ తారీఖునే పూర్తి స్థాయిలో ఎలాంటి ఆంక్షలు నిబంధన లేకుండా అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా.సమీక్షలు సదస్సుల పేరుతో కాలయాపన చేస్తూ. మార్గదర్శకాల పేరుతో. రుణబారం తగ్గించుకునే ప్రయత్నం బాధాకరమని కావున డిసెంబర్ 12 .2018. కి ముందున్న రైతులకు వర్తించదు అనే నిబంధన. ఆసంమంజసమని రేషన్ కార్డు ( ఆహార భద్రత కార్డు ) పీఎం కిసాన్ పథకం ప్రామాణికమని. ప్రకటించడం. రెన్యువల్ చేసుకున్న రైతులకు. పథకం వర్తించదని చెప్పడం బాధాకరమని. అలాగే. సామాన్య మధ్యతరగతి రైతులు వారి పిల్లల చదువుల కోసం. ఇతర దేశాలకు పంపడం కోసం. ఐటీ రిటర్న్ చెల్లించే వారికి కూడా ఈ పథకం వర్తింపచేయాలని బ్యాంకులతో సంబంధం లేకుండా ఏ బ్యాంకులో పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు. ఎలాంటి నిబంధనలు పెట్టకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రైతులమాఫీ. వర్తింపచేయాలని అన్నారు. ఇలాంటి మార్గదర్శకాలు ఇచ్చి రైతుకు రుణభారం తగ్గించడం కన్నా ప్రభుత్వ భారం తగ్గించుకునే ప్రయత్నం చేసి లక్షలాది రైతుల ఆశలపై నీళ్లు చల్లడమే అని విమర్శించారు

## ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**–బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేస్తూ ఎలాంటి షరతులు లేకుండానే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలపరిమితి రేషన్ కార్డు కొన్ని నిబంధనలు పెట్టడం వల్లన రైతులకు అన్యాయం జరుగుతుందని ఏ స్కీం ద్వారా రుణం తీసుకున్న ఎప్పటినుంచి బ్యాంకులో రుణాలు ఉన్న రైతులందరికీ కూడా తప్పనిసరిగా రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని వారు కోరారు. రైతుబంధు రైతు భరోసా రైతు రుణమాఫీ మీద ఎప్పటికప్పుడే రైతులు చాలా ఆశలు పెట్టుకున్నారని తక్షణమే రైతు భరోసా వేయడంతో పాటు రెండు లక్షల రుణమాఫీ షరతులతో సంబంధం లేకుండా స్కీములతో సంబంధం లేకుండా కాలపరిమితి విధించకుండా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రైతులందరికీ వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా రైతులతో సమానంగా కవులు రైతులను కూడా ఆదుకుంటామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని దానికి కూడా అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కోరారు.



## ఘనంగా మొహరం పండుగ

జన్నారం మండల విలేఖరి, జనసముద్రం న్యూస్, జూలై 16
జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు, భక్తులు మొహరం పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మొహరం పండుగ సందర్భంగా మంగళవారం జన్నారం పట్టణంలోని అక్కపల్లి గూడెం నుండి పలు కాలనీల మీదుగా ప్రధాన రహదారిపై నిర్వాహకులు పీరీలను ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు ఆ పీరీలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కుల, మతాలకు అతీతంగా మొహరం పండుగను ప్రజలు నిర్వహించుకుంటారని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మొహరం పండుగ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## 63వ బూత్ లోని వీధి లైట్లకు మరమ్మతులు

జనసముద్రంన్యూస్ జూలై 16, పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణం.శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని పదో వార్డులోని 63వ బూత్ నందు బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష దగ్గర ఉండి కరెంట్ స్తంభాలకు ఉన్న వీధి దీపాలకు మరమ్మతులు చేసి బాగు చేయించడం జరిగింది.



## గ్రామ పంచాయితీ కార్యాలయానికి సీఎం డిప్యూటీ సీఎం ఫోటోలు అందజేత

జన సముద్రం న్యూస్ చింతూరు 16జులై 24:- అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయానికి మంగళవారం నాడు టీడీపీ జనసేన కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయానికి అందించారు. ఫోటో పంపిణి లో టీడీపీ మండల నాయకులు తుర్రం తమ్మయ్య సవలం గంగరాజు వార్డ్ మెంబెర్ సున్నం జోగయ్య రవ్వ జోగయ్య మడకం రాజు శివాజీ జనసేన నాయకులు దోమల బాబీ మీడియం సుధీర్ రవ్వ కామేష్ ఎడమ పవన్ బంటి వినోద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బంగారు మైసమ్మ గుడి నందు మొక్కు తీర్చుకున్న 8వ వార్డు టీడీపీ శ్రేణులు

జనసముద్రంన్యూస్, జులై 16, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, రూరల్.

జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామం లోని బంగారు మైసమ్మ గుడి నందు మొక్కుకున్న మొక్కుబడి ని చెల్లించిన మాచర్ల పట్టణంలోని 8 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు భాగం హనుమంత రావు మరియు రెటంటాల పుల్లారావు .ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి , సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జున రావు , మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర.దుర్గారావు , పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు,రామాటాకీస్ జాని , మండాది తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నారెడ్డి , మాజీ కౌన్సిలర్లు లెనిన్ బాబు , మంజుల వెంకటేశ్వర్లు , చిట్టేటి శ్రీను , షేక్ జాని , 8 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు వంగేపరపు కోటేశ్వరరావు , వంకాయలపాటి రాజీవ్ కుమార్ , చల్లా సాంబ , గెల్లిపోగు మరియదాసు , పీట్ల బాబు , జనసేన పట్టణ నాయకులు లాలకృష్ణ గౌడ్, వినోద్ కుమార్ , చైతన్య , శ్రీహరి , కటకం నరేష్ , ఫారూక్ , లక్ష్మణ్ , బీజేపి నాయకులు క్రాంతి కుమార్ , మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్చార్జులు , తెలుగుదేశం, జనసేన , బీజేపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## విద్యుత్ షాక్ కి గురై విద్యార్థి మృతి



ఏలూరు జిల్లా, పోలవరం మండలం జన సముద్రం న్యూస్ జూలై 16 (ప్రతినిధి)విద్యుత్ షాక్ కి గురై విద్యార్థి మృతి చెందిన సంఘటన పోలవరం మండల కేంద్రంలో పాత పోలవరం వద్ద మంగళవారం జరిగింది. పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాత పోలవరం గ్రామానికి చెందిన కోవేటి ప్రసాద్ ( 11) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఉదయం కడమ్మ స్లూయిజ్ వద్ద గేట్లనుండి పారుతున్న నీటిలో స్నానానికి దిగి స్నానం చేస్తున్న తరుణంలో పైనుంచి వెళుతున్న విద్యుత్ వైర్ తెగి నీటిలో పడడంతో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యార్థి తండ్రి పోసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ కొండ సత్యనారాయణ ని వివరణ కోరగా తెగిపడిన వైరు న్యూట్రల్ వైరని సాధారణంగా నేల మీద అయితే ఎలాంటి ప్రమాదం ఉండదని నీటిలో పడటం వలన విద్యుత్ ఘాతానికి గురైనట్లు ధ్రువీకరించారు. విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన బాలుడి కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున నష్టపరిహారం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు .

# పంచగ్రామాలలో పర్యటన చేసిన గంకల కవిత అప్పారావు

### గంకల కవిత అప్పారావు కృషితో పంచగ్రామాలకు నూతన రోడ్డు

### పంచగ్రామాల నూతన రోడ్డు నిర్మాణ పనులను అతి త్వరలో మొదలు పెడతామని గంకల కవిత అప్పారావు హామీ

### గుడ్ మార్నింగ్ గంకల పట్ల సానుకూల స్పందన లభిస్తుందంట్లూ ప్రజల నుంచి విశేష స్పందన



జనసముద్రం న్యూస్, కప్పరాడ,కంచరపాలెం,విశాఖపట్నం,జూలై16,గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 48వ వార్డులో 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ఏర్పాటు చేసిన గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం పట్ల సానుకూల స్పందన లభిస్తుందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారి అభిప్రాయం తెలిపారు. 48వ వార్డులో గల పంచగ్రామాలు అయిన బాపూజీ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ ప్రాంతంలో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో రోడ్డు నిర్మాణం చేపట్టమని వచ్చిన పిర్యాదు మేరకు పంచగ్రామాలు అయినా బాపూజీ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ ప్రాంతంలో 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు పర్యటన చేసి జీవీఎంసీ కౌన్సిల్ లో పోరాటం చేసి నిధులను రప్పించడం జరిగిందని అతి త్వరలో నూతన రోడ్డు నిర్మాణంనకు కృషి చేసి రోడ్డు నిర్మాణం చెప్పడతామని మంగళవారం నాడు పంచ గ్రామల రోడ్డు ప్రాంతాలను పరిశీలన చేసారు. ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు పంచగ్రామాలు అయినా బాపూజీ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ ప్రాంతంలో రోడ్డు మరమ్మతుల పట్ల వచ్చిన పిర్యాదు మేరకు పర్యటన చేసి జీవీఎంసీ కౌన్సిల్ లో చర్చించి రోడ్డు కేటాయించేలా కృషి చేయడం జరిగిందని ఈ సందర్భంగా మంగళవారం నాడు వార్డులో పర్యటన చేసి బాపూజీ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ ప్రాంతాలలో పర్యటన నూతన రోడ్డు ఏర్పాటు కు పర్యవేక్షణ చేయడం జరిగిందని,నూతన రోడ్డు నిర్మాణంతో పంచ గ్రామాల్లో రోడ్డు సమస్య అనేది లేకుండా జరుగుతుందని, పాదాచారులకు, వాహనదారులకు ఇబ్బందులు తొలగితాయాన్ని అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు కాంట్రాక్టర్ తో గంకల కవితా అప్పారావు సంప్రదించి వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరినట్లు తెలిపారు. నిరంతరం వార్డు ప్రజల కోసం శ్రమిస్తూ వార్డు సమస్యలను తన సొంత సమస్యలుగా పరిష్కారం చూపుతున్న గంకల కవితా అప్పారావు నిర్వీర్యమ కృషి పట్ల పంచ గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు.

## కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన బాల బాలికల యోగ క్షేమాలను ఆరా తీసిన కలెక్టర్



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 16వారి సమస్యలను నేరుగా తనకు తెలుపుకోవచ్చని భరోసా ఇచ్చిన కలెక్టర్...మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి...ఏలూరు, జూలై,16:ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించినటువంటి కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను ఇద్దరినీ కోల్పోయినటువంటి అనాధ బాలబాలికల తో వారి యొక్క యోగక్షేమాలను మరియు భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకోవటానికి యాన్యువల్ ఇంట్రక్షన్ మీటింగ్ విత్ పిఎంకేర్ బెనిఫిషరీస్ లకు మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమి హాల్ నందు ఆత్మీయ సమావేశం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి మరియు బాలల కు గార్డియన్ గా ఉన్న కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ బాలల( పిఎంకె బెనిఫిషరీస్) యొక్క వ్యక్తిగత యోగక్షేమాలను , ఆరోగ్య విషయాలను, చదువు పరిస్థితి, తెలుసుకొని బాలబాలికలు చదువు పట్ల ఏ విధంగా ప్రతి విషయంలోనూ ముందుకు వెళ్లి ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకొని తమకంటూ సమాజంలో గౌరవప్రదమైన స్థితిలో ఉండాలని, అలాగే బాల బాలికలకు సంబంధించినటువంటి ఎటువంటి అవసరతలు చదువు విషయం గానీ మరియు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కూడా స్వయంగా తనకు తెలియజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు వయసు నిండిన బాల బాలికలకు 10 లక్షలు డిపాజిట్ అయిన పోస్టల్ ఎకౌంట్స్ సంబంధించినటువంటి పాస్ బుక్స్ 19 మంది కి అందించారు. అలాగే బాల బాలికలకు సంరక్షకులుగా ఉన్నటువంటి గార్డియన్ లందరూ ఇంకా బాధ్యతగా క్షేమంగా చూసుకోవాలని అలాగే ఇప్పటివరకు బాల బాలికలకు వారు అందించిన సేవలకు బాలబాలికలకు సంరక్షణ గా ఉన్నటువంటి వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వారికి ఏమి అవసరం అయినా డైరెక్ట్ గా కలెక్టరు కి కాల్ చేయవచ్చని వారి ఫోన్ నంబర్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం నందు పోస్టల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ సూపర్డెంట్ అయినటువంటి డి శ్రీనివాస్ , జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మరియు సాధికారత అధికారి కే. ఏ .వి .ఎల్ .పద్మావతి ,జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్. సూర్య చక్రవేణి , ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, జిల్లా ఎడ్యుకేషనల్ అధికారి ఎస్. అబ్రహం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డి .నీలాద్రి , ఏఎల్ఎస్ఓ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష జి.రాధాకృష్ణ , బాలల సంక్షేమ సమితి సభ్యులు పి .వెంకటేశ్వరరావు , కే .హైమావతి , సిహెచ్ .రాజేశ్వర రావు , డి సి పి యు సిబ్బంది ఇన్స్టిట్యూషనల్ కేర్ సిహెచ్ .శ్రీకాంత్, జాహ్నవి , బాలస్వామి,రాజేష్, రాజ్కుమార్, సునీత, మాధవి, శంకర్,రాజు ధనలక్ష్మి, 39 బాలలు, వారి యొక్క సంరక్షకులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, అతిసారం వ్యాదులను అరికట్టెందుకు చర్యలు. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 16ఏలూరు : కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు జిల్లాలో స్టాప్ డయేరియా ప్రచారం విస్తృతంగా జరుగుతుందని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి మండలం, తాటియాకులపాలెం గ్రామ పంచాయతీ ఆకస్మికంగా తనిఖీ చేసి మండలంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, ఓ.హెచ్.ఆర్ త్రాగునీరు ట్యాంకు పరిశీలించి పంచాయతీ రాజ్ సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి పంచాయతీ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉందన్నారు. అలాగే త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్ నందు టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్ ట్యాంక్ స్టెయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలన్నారు. ఈవోపీఆర్డి పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు గ్రామాలలో పారిశుభ్రతను మానిటర్ చేయాలని ఆదేశించారు. పంచాయతి సెక్రటరీ, ఈఓపిఆర్డి ఏ ఏ ప్రాంతాల్లో చెత్త పోగుపడుతుందో గ్రహించి తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన లీకేజీలు అరికట్టకపోతే త్రాగునీరు కలుషితమయ్యి డయేరియా ప్రబలుతుందని వెంటనే లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్, ఎస్.ఎస్, పిడబ్ల్యుడి ట్యాంకుల నీటి నిల్వలను తరచు టెస్టింగ్ చేయించాలని, అలాగే గృహాల్లో వినియోగించే ట్యాంకులను కూడా టెస్టింగ్ చేయడంతో పాటు శుభ్రంగా ఉంచుకునేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు 31 వరకు "స్టాప్ డయేరియా కాంపెయిన్" నినాదంతో డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగితుందని. స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసారని. ప్రత్యేక ప్రణాళిక ద్వారా డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు డయేరియా భారిన పడితే బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించడం జరుగుతుందని అయితే సీజన్ మారినందున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సమాచారం, అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి సందర్శించి ఏమైనా డయోరియా కేసులు నమోదు అయితే డేటాను పరిశీలించి వెంటనే చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి టి.నిఖిల్, పంచాయతీ కార్యదర్శి వీరలక్ష్మి, జి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు విజన్ తో పారిశ్రామిక అభివృద్ధి

### రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి

రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్ జూలై 16ఆంధ్రప్రదేశ్ , అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం.ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక అభివృద్ధిని ఏర్పాటు చేయడంలో చంద్రబాబు నాయుడుకి ఎవరు సాటి రారని ముఖ్యంగా ఆయన ప్రమాణ స్వీకారానికి పారిశ్రామిక అధినేతలు ఎంతోమంది వచ్చిన సందర్భం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు ముఖ్యంగా చంద్రబాబు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి దేశాలకు తెలుసునని ఆయన అన్నారు.రాఘవ రాజాపురం టిడిపి కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉత్తుత్తి మాటలతో కాలయాపన చేసిందని ప్రస్తుతం అలా లేదని అన్నారు అదేవిధంగా రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో పెండింగ్ సమస్యలపై ప్రత్యేకంగా చంద్రబాబుతో చర్చించి తప్పక అన్ని పనులను విజయవంతంగా పూర్తి చేసి చెప్పిన మాటకు కట్టుబడి పనిచేస్తామని రూపానంద రెడ్డి అన్నారు.రైతులు పడుతున్న శ్రమలను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన కోల్డ్ స్టోరేజ్ తదితర వాటిపై దృష్టి సారించి రానున్న కాలంలో రైతు ప్రభుత్వం గా పనిచేస్తామని రూపానందరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లెం వెంకటరమణారెడ్డి, ఎన్ ఎస్ ఆర్, తిరుపతి శేఖర్, కొలవల సుబ్బరామిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## సత్యసాయి సేవలకు ఎల్లలు లేవు.

జనసముద్రంలో ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 16ఏలూరు జిల్లా కలెక్టర్ మరియు ఎస్ పి. లు. సత్యసాయి సేవా సంస్థల యొక్క కార్యక్రమాలకు ఎల్లలు లేవని ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వీ మరియు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ కొనియా డారు. జిల్లాకు కొత్తగా వచ్చిన వీరిని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు శ్రీ కానుమిల్లి శేఖర్ రావు మర్యాదపూర్వకంగా ఈరోజు వారి కార్యాలయం అందు కలవడం జరిగినది ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీమతి వెట్రీ సెల్వి మాట్లాడుతూ సత్యసాయి సంస్థల ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ సేవా కార్యక్రమాలను గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు జిల్లా అధ్యక్షుడు జిల్లాలో జరుగుతున్న విద్య వైద్య మరియు అన్నపూర్ణ ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న నిత్యాన్న దాన పథకాన్ని గురించి తెలియజేశారు జిల్లాలో అందిస్తున్న శుద్ధ జలాన్ని గురించి వివరించారు త్వరలో ప్రారంభించే శ్రీ సత్య సాయి విద్యాలయం గురించి ఆమెకు వివరించారు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ సత్య సాయి సంస్థల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను కొనియాడారు జిల్లాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో సత్యసాయి సేవాదళ్ వారు అందిస్తున్న సేవలను గురించి సేవలను గురించి మరీ మరీ అడిగి తెలుసుకున్నారు అడిగి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కలెక్టర్ మరియు ఎస్పీలకు పూల బొకేలను అందించారు ఈ కార్యక్రమంలో ఏలూరు సమితి కన్వీనర్ పైడేటి రామారావు పదాధికారి సోడిశెట్టి శాంత కుమార్ సబ్ జోన్ కన్వీనర్ వై వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు


# దేవరకొండ లో ఇంటర్ ,డిగ్రీ మంజూరు చేయాలి



జనసముద్రం దేవరకొండ,ప్రతినిధి జులై:16 దేవరకొండ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ రెసిడెన్షియల్ బాలుర గురుకుల 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠశాల మరియు ఇంటర్ డిగ్రీ గురుకుల బాలుర కళాశాల మంజూరు చేయాలని నేరడిగొమ్ము కస్తూరిబా గాంధీ పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన నల్లగొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ను దేవరకొండ దళిత సంఘాల ఆధ్వర్యంలో కలిసి ఎస్సీ రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాల మరియు ఇంటర్ డిగ్రీ బాలుర కళాశాల మంజూరు చేయించగలరని విజ్ఞప్తి చేయడం జరిగింది నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ,దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సానుకూలంగా స్పందించారని దేవరకొండ దళిత సంఘం నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, ఎర్ర ఆంజనేయులు ,నాగిళ్ల వెంకటయ్య ,ఆరెకంటి యేసయ్య, కొండ్రపల్లి నగేష్, హరికృష్ణ, లక్ష్మయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

# రీల్స్ తో జర జాగ్రత్త,రీల్స్ తో అనర్థాలు అనేకం.





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 జూలై

ప్రస్తుతం ప్రపంచమంతా సోషల్ మీడియాతో కాలం నడుస్తోంది. చాలామంది వివిధ రకాల వీడియోలు, రీల్స్ చేస్తూ ఫేమస్ అవుతున్నారు.

నేటి యువతీ యువకులు రీల్స్ మోజులో పడి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారు.

కేవలం యువతీ, యువకులు మాత్రమే కాదు వివాహితులుకూడారీల్స్ప్రవాహంలోకొట్టుకుపోతున్నారని మనో వైజ్ఞానిక రంగాల నిపుణులు, సామాజిక విశ్లేషకులు యువతకు హితవు పలుకుతున్నారు.

రీల్స్ లో రోడ్లపై, వాహనాలపై, పెద్ద పెద్ద భవంతులపై ఎంతో ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తూనే ఉన్నారు.

అయితే అన్నిసార్లు పరిస్థితులు అనుకూలంగా ఉండకపోవచ్చు. చాలా సందర్భాలలో ప్రమాదపు అంచుల్లో యువతీ, యువకులు రీల్స్ చేస్తూ ప్రాణాలు కోల్పోయారని ఆవేదనలు వెల్లడి చేస్తున్నారు.

డ్రైవింగ్ రాకున్నా కొండపై తొలి సారిగా కారు నడుపుతున్నట్లు అందులోనూ రివర్స్ తీస్తూ రీల్స్ కు పోజులిచ్చిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి.

నిజానికి స్మార్ట్ ఫోన్స్ అందుబాటులోకి వచ్చాక యువత లైఫ్ స్టైల్ పూర్తిగా మారిపోయింది.

చిన్న, పెద్ద అనే తేడా లేకుండా సోషల్ మీడియాలో రకరకాల విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. సోషల్ మీడియా ముఖ్య జీవితంలో ఒక భాగం అయిపోయింది. చెడు వ్యసనాలకు దారి తీస్తుంది.

లైకుల కోసం, కామెంట్ల కోసం నానా ప్రయత్నాలు చేస్తున్నారు.

విచిత్ర వేషధారణతో రీల్స్ చేస్తున్నామన్న సంగతి యువత మరిచిపోతున్నారు.

కొందరు డ్యాన్సులతో, మరికొందరు ఫన్నీ వీడియోస్ తో, క్రియేటివ్ కంటెంట్ తో రీల్స్ చేసి మంచి సెలబ్రిటీ అయిపోవాలని ఒళ్ళు మరిచి రీల్స్ చేస్తున్నారు.

నడి రోడ్డుపై డాన్సులు చేస్తూ పబ్లిక్ కు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు. కుటుంబ సభ్యులతో, ఆత్మీయులతో గొడవలు పడేందుకు కూడా సిద్ధమవుతున్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనించి పిల్లలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మంచి గైడ్ గా వ్యవహరించాలని మనోవిజ్ఞాన శాస్త్ర వేత్తలు, సామాజిక విశ్లేషకులు, సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు కోరుతున్నారు.

# ముదిరాజులను బిసి-డి నుండి బిసి ఏ లోకి మార్చాలని తహసిల్దార్ కు వినతి పత్రం

- ♦ముదిరాజుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000కోట్ల బడ్జెట్ కేటాయించాలి..
- ♦చేపల వృత్తిలో ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాలు ఇవ్వాలి...
- ♦ మంత్రివర్గంలో ముదిరాజులకు స్థానం కల్పించాలి..




జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్: ముదిరాజులను బిసి 'డి' నుండి బిసి 'ఏ' లోకి మార్చాలని కోరుతూ సైదాపూర్ తహసిల్దార్ కు మంగళవారంముదిరాజులువినతిపత్రంఅందజేశారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులురాయిశెట్టిచంద్రయ్యముదిరాజ్,మహాసభ మండల అధ్యక్షులు రేగుల అశోక్ ల ఆధ్వర్యంలో ముదిరాజుల సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నితహసిల్దార్ కు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని,చేపల వృత్తిలో ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాలు ఇవ్వాలని కోరారు.

50సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ కు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చే ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో సొసైటీలకు నగదు బదిలీ చేయాలికోరారు. ముదిరాజులప్రాతినిధ్యంపెంచడానికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. తెలంగాణశాసనమండలిలో మూడు స్థానాలు,రాజ్యసభలో ఒక స్థానం కల్పించాలన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరుచేసి75శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ముదిరాజులు రాజకీయ,ఆర్థిక,సామాజిక సేవ రంగాల్లో రాణించినప్పుడే సొసైటీలో గుర్తింపు ఉంటుందనినాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య,మండలఅధ్యక్షులు రేగుల అశోక్,మండల ప్రధాన కార్యదర్శి గుళ్ళ అశోక్,మండల పిఆర్ఓ గుళ్ల అజయ్,మండల యువత అధ్యక్షులు మద్ది పవన్, గ్రామ శాఖల అధ్యక్షులు అధ్యక్షులు నెల్లి రాములు,గంగాధర మల్లయ్య,అధ్యక్షులు కాశవేణి మొగిలి,జిల్లా కార్యదర్శి నెల్లి పోచయ్య,పిట్టల సారయ్య,గందే రమేష్,పోలవేణి బిక్షపతి,శ్రీనాథ్,గుళ్ళ సారయ్య,నెల్లి శంకర్,నెల్లి సదానందం,మెడవేణి నరేష్,నెల్లి శ్రీకాంత్,మద్ది రాజు,గుళ్ళ రాజు,గుళ్ళ శ్రీను,గుళ్ళ నరేష్,గుళ్ళ సదానందం,బొల్ల శ్రీను,అన్ని గ్రామాల ముదిరాజ్ యువకులు,కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంట జంక్షన్ (చౌరస్తా) డ్యామేజ్ అయింది

- ♦పట్టించుకునే నాథులు (నాయకులు) కరువయ్యారు.
- ♦కాంట్రాక్టు ల లబ్ధి కోసమే డిజైన్ లలో మార్పులు.





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 16 జూలై

కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలోగల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట గాంధీ చౌరస్తా (జంక్షన్) లో డ్యామేజ్ అయింది. పట్టించుకునే నాథులు (నాయకులు), అధికారులు కరువయ్యారు.

**డ్యామేజ్ అయినప్పుడల్లా**

కాంట్రాక్టుల లబ్ధి కోసమే డిజైన్ లలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని పట్టణ వాసులు వాపోతున్నారు.

**ఓటర్ల రోధనలు కూడా మిన్నంటాయి.**

ఇప్పటికే నాలుగు డిజైన్లు మార్పులు చోటుచేసుకున్నాయి.

ఫెన్సింగ్ డిజైన్ లలో మార్పులు చేసుకోవడం, కాంట్రాక్టర్ల లబ్ధి అంశంపై హుజూరాబాద్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రధానంగా జమ్మికుంట పట్టణంలోని ఓటర్ల లో చర్చనీయాంశంగా మారింది. జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు అభివృద్ధిపై నిర్లక్ష్యం కనబరుస్తున్నారు.

ఎంతో ప్రతిష్టాత్మకమైన జమ్మికుంట గాంధీ చౌరస్తా అంటేనే ఎన్నో స్మృతులకు నిలయం.

అటువంటి గాంధీ చౌరస్తా (జంక్షన్) డిజైన్లు డ్యామేజ్ లు కావడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

ఇటీవలనే నిర్మించిన ఈ డిజైన్ డ్యామేజ్ కావడంతో గాంధీ చౌరస్తా (జంక్షన్) పూర్తిగా బోసిపోయింది.

ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రవాణాశాఖామంత్రిపొన్నంప్రభాకర్ లు తక్షణమే స్పందించి జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని జమ్మికుంట పట్టణవాసులు, ఓటర్లు, యువత,ప్రజా సంఘాల నాయకులు, సామాజిక విశ్లేషకులు, సామాజిక కార్యకర్తలు వేడుకుంటున్నారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కోరుతున్నారు. ప్రధానంగా వారసంత (మంగళవారం) రోజున

జన సమ్మర్ధం ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో జమ్మికుంట పోలీస్ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మహిళలు, మహిళా సంఘాలనేతలు,సామాజికకార్యకర్తలు కోరుతున్నారు.

# కోదండరాం చేతుల మీదుగా శ్రీ ముక్తేశ్వర చారిటబుల్ ట్రస్ట్ పోస్టర్ ఆవిష్కరణ




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (ప్రతినిధి) జూన్ 16 కోదండరాం నివాసంలో శ్రీ ముక్తేశ్వర చారిటబుల్ ట్రస్ట్ పోస్టర్ను మంగళవారం ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ఆవిష్కరించారు ఇందులో ఆయన మాట్లాడుతు ముక్తేశ్వర చరెటేబుల్ ట్రస్ట్ ఏంటగానో జనాలకి వైద్య రంగంలోనూ ఉపయోగపడుతుందీ ఇప్పుడు డ్రగ్స్ పై అవగాహన కల్పించడానికి ముందుకు అడుగువెయ్యడం జరిగింది. ఇంధోలో బాగంగా జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతు విద్యార్థులు మెల్లగా చిన్న చిన్న అలవాట్లకు అవగాహనలేకబానిసైడ్రగ్స్నీ ఘంజాయిని విచ్చలవిడిగా తాగుతు గొడవలను చేస్తు జనాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అలాంటి వాళ్లకు అవగాహన కార్యక్రమలు పోలీస్ స్టేషన్ లో జరుగుతున్నాయి అనంతరం. శ్రీ ముక్తేశ్వర చారిటబుల్ ట్రస్టు వారిని అభినందించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో, శ్రీ ముక్తేశ్వర చార్జిబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు రమణారెడ్డి, రాణి ట్రస్ట్ సభ్యులు, ఓయూ ప్రొఫెసర్ రామేశ్వరరావు జి, ఆడియో ఇంజనీర్ ప్రెసిడెంట్ డాక్టర్ సాజిద్ ఖాన్, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు సలీం తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు చెట్లను నాటాలి,నాటిన చెట్టును సంరక్షించాలి

## -ఎమ్మెల్యే కుంభం తో కలిసి చెట్లను నాటిన ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్య నారాయణ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా

జూలై. 16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా,వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టడం జరిగింది.

అందులో భాగంగా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్కళాశాల లో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కు పుష్ప గుచ్చం అందజేసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన,తెలంగాణ రాష్ట్ర డిగ్రీ,&పీజీ,కళాశాల ల రాష్ట్ర అధ్యక్షులు,డా,బొజ్జ సూర్య నారాయణ రెడ్డి అనంతరంఎమ్మెల్యే కలిసి,చెట్లను నాటడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను,నాటాలని నాటిన ప్రతి చెట్టును కాపాడాలని అన్నారు. చెట్లు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ తో పాటు చెట్ల వల్ల కలిగే లాభాలను విద్యార్థుల కు వివరించారు. అదే విధంగా విద్యార్థులు,తమ పాఠశాల లో కళాశాల లో,తమ ఇంటి పరిసరాలలో, చెట్లనునాటివాటికి,ప్రతిరోజు,నీళపోసిరక్షించాలనిసూచించారు. అలాగే,రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, చెట్లను,నాటి పెంచడం,వలన అవి మనకు స్వచ్ఛమైన,గాలితో పాటు,వివిధ రకాలుగా ఉపయోగపడుతాయని అన్నారు. చెట్లను పెంచడం వలన ఆక్సిజన్ను,అందిస్తాయని గాలి,నాణ్యతను మెరుగుపరుస్తాయని,వాతావరణమెరుగుదల,నీటిని,సంరక్షించడం,నేలనుసంరక్షించడం,మరియువన్యప్రాణులకు,చెట్ల వల్ల మద్దతు లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. అందుకే ప్రతి విద్యార్థి,సామాన్య ప్రజలు విధిగా ఒక మొక్కను,నాటి వాటిని రక్షించాలని వృక్షో రక్షతి రక్షిత,వృక్షాలను మనం కాపాడుతే అవి మనల్ని కాపాడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్మా యాదాద్రి జిల్లా అధ్యక్షులు డా.పగిడాల జలంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మిర్యాల దుర్గా ప్రసాద్, జిల్లా బాధ్యులుతుంగతుర్తిరంగారావుతదితరులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ ఈరపాక నరసింహ,పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,కాంగ్రెస్ పార్టీసీనియర్నాయకులుబీసుకుంట్లసత్యనారాయణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం

## పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :16

ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ( సీపీఐ )నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండలంలోని చెన్నంనేనిపల్లి ,చింతకుంట్ల గ్రామాలలో సిపిఐ శాఖ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి తెలంగాణ సాధన వరకు జరిగిన వీరోచిత పోరాటాల్లో ఎర్రజెండా సిపిఐ పార్టీ అగ్రభాగాములో నిలిచిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి పోరాడుతుంది ఎర్ర జెండా నే అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై ప్రకటనతో కాలయాపన చేయకుండా తక్షణమే కార్యచరణ చేపట్టాలని ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.

సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇల్లు నిర్మించాలని, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. చెన్నమనేనిపల్లి గ్రామములో సిపిఐ పార్టీ జెండాను గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల భిక్షమయ్య ఎగరవేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పీ శేఖరాచారి, కళ్ళు చరణ్ రెడ్డి, శ్రీనివాస్,ధర్మయ్య, నాగయ్య,ఆర్లచ్చిరాం,టేకులపల్లివెంకటయ్య,మధు,కాశయ్య, లక్షమయ్య,ఇద్దయ్య,మీనమ్మ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి రాష్ట్ర మంత్రి బహిరంగ లేఖ




జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 16 : కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం బహిరంగ లేఖను రాశారు.

కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాననిఅందులోతొలుత గా పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రం మరియు ప్రత్యేకంగా కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి వచ్చే బడ్జెట్ సెషన్లో తగినంత బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చూడాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో వేగవంతమైన అభివృద్ధి కోసం కేంద్ర-రాష్ట్ర సంబంధాలను మెరుగుపరచడంలో కేంద్ర ప్రభుత్వానికి తన మద్దతును అందించడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

ఈ విషయంలో రాష్ట్ర విభజన సమయంలో మన రాష్ట్రానికిఇచ్చినహామీలు,వాగ్దానాలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వ నిబద్ధతగా వ్యవహరించాలని సూచించారు.

రాష్ట్రానికి కేంద్రం నిధులు తీసుకురావడంలో కేంద్ర మంత్రిగా మీ పాత్ర చాలా కీలకమైనదని అన్నారు.

తాను రాష్ట్ర మంత్రిగా, కరీంనగర్ బిడ్డ గా, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల ప్రయోజనాల కోసం అవసరమైన బడ్జెట్ కోసం చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఈ అభివృద్ధి పనులగురించితమదృష్టికితీసుకురావాలనుకుంటున్నానని స్పష్టం చేశారు.

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయడం,

మిడ్ మానేరు , గౌరవెల్లి ప్రాజెక్ట్ భూనిర్వాసిత భాదిత కుటుంబాలకు

సూక్ష్మ ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపన,

శాతవాహన విశ్వవిద్యాలయానికి 200 కోట్ల ఆర్థిక సహాయం అందించడం ,

కరీంనగర్, తిరుపతి మధ్య రైల్వే మార్గం డబ్లింగ్ వేగవంతం చేయడం,కరీంనగర్, షిర్డీ మధ్య రైల్వే మార్గండబ్లింగ్నువేగవంతం చేయడం,హుస్నాబాద్లో మెడికల్ కాలేజీ మంజూరు ,.కొత్తపల్లి నుండి జనగాం జాతీయ రహదారి మంజూరు, సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధికి నిధులు,

వేములవాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి నిధులుఎం ఎల్ ఎం, పి ఎం ఈ జి , ఎన్ హెచ్ ఎం పథకాల కింద తగినంత బడ్జెట్ కేటాయింపు,

రాబోయే బడ్జెట్ సమావేశాలలో పైన పేర్కొన్న అభివృద్ధి పనులను కార్యరూపం దాల్చేందుకు కరీంనగర్ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించాలని కోరుతున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

# ఉచిత ఇసుక విధానంలో మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ, ఇన్చార్జిలు కానీ, జోక్యం చేసుకోవద్దు

- లంచాలకు పాల్పడి.... టిడిపి పార్టీకి.. జనసేన పార్టీకి చెడ్డపేరు తేవద్దు...
- అలా చేసినట్లు తెలిస్తే... కఠిన చర్యలు తప్పవు..!
- క్షమించడం అనేది జరగదు...! గుర్తుంచుకోండి....???
- ఉచిత ఇసుక విధానంలో మంత్రులు ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచన...!



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ జూలై 16 జనసముద్రం న్యూస్

ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలి. లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలి. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసింది" అని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.

# పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్ పి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్





జనసముద్రం దేవరకొండ ప్రతినిధి జులై 16:
నేరేడుగొమ్ము మండల కేంద్రంలో మొహర్రం పండుగ సందర్భంగా పీర్లచావడిని నల్గొండ ఎంపీ శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ . ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మన దేశంలో మతసామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లింలు కలిసి జరుపుకునే ఏకైక పండుగ పీర్ల పండుగ అని, అదే స్ఫూర్తిగా ప్రజలందరూ సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. దేవరకొండ నియోజక వర్గ ప్రజలందరికి మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా... రహదారి

- చిన్నపాటి వర్షానికే నిండుతున్న గుంతలు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, స్థానిక ప్రజలు
- పట్టించుకోని అధికారులు...?





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సారపాక జూలై 16 (జనసముద్రం న్యూస్ )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక అది నిత్యం విద్యార్థులు నడిచే ప్రాంతం. ఎంతో మంది ఉద్యోగానికి సైతం పగలు, రాత్రి సమయాలలోషిఫ్టుప్రకారం విధులకు హాజరవుతారు. కానీ రహదారి మాత్రం గుంతలమయంగా మారింది. రహదారిపై ఎక్కడో ఒకచోట గుంత ఏర్పడటం సహజం కానీ ఇక్కడ రహదారి ఎంత వెడల్పు ఉందో అంతమేర గుంత ఏర్పడి విద్యార్థులతో పాటు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. ఈ రహదారి మీదుగా ఆటోలు, ద్విచక్ర వాహనాలు, పాఠశాలల స్కూల్ బస్ లు వెళ్ళాలంటే సాహసమనే చెప్పాలి. మరోపక్క చిన్నపాటి వర్షానికే రహదారిపై ఏర్పడిన గుంతలు నీటితో నిండి ప్రమాదాలకు
దారి తీస్తున్నాయి. కనీసం ఆ రహదారి మీదుగా పాదాచారులు వెళ్ళాలన్నా ఇబ్బందే. ఎంతో మంది విద్యార్థులు ఈ రహదారిపై సైకిల్ పై వెళ్తూ ఎన్నోసార్లు కింద పడి గాయాలపాలైన సంఘటనలు అనేకం.

**ఇంతకీ ఈ రహదారి ఎక్కడుందంటారా?**

అదే నండి ప్రముఖ పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలోనే. ఐటిసి కర్మాగారంలో పని చేసే ఎంతో మంది నిత్యం ఈ రహదారి మీదుగా రాకపోకలు
సాగిస్తుంటారు. భద్రాచలం గోదావరి బ్రిడ్జికి అతి సమీపంలో ఉంటుంది. సారపాక మసీద్ సెంటర్ లోని ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్నదే ఈ రహదారి. సారపాక ప్రధాన రహదారి నుండి తాళ్ళగొమ్మోరు
వెళ్ళే రహదారి. కనీసం పాఠశాల విద్యార్థులు నిత్యం సంచరించే ప్రాంతం, పటిష్టంగా మరమ్మత్తులు చేయించాలన్న ఆలోచన ఏ ఒక్కరికీ లేకపోయింది. స్థానిక ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యను తెలియజేయగా బిపిఎల్ కర్మాగారానికి చెందిన యాష్ (బూడిద)ను తీసుకువచ్చి రహదారిపై ఏర్పడిన గుంత్లో పోసి మమ అనిపిస్తున్నారు. కానీ పటిష్టంగామరమ్మత్తులుచేయించేవారేకరువయ్యారు. రాత్రి సమయాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే కనీసం ఆటోలు కూడా సక్రమంగా వెళ్ళే పరిస్థితి లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు సారపాక మసీజ్ సెంటర్లో గుంతలమయంగా మారినరహదారికి పకడ్బందీగా మరమ్మత్తులకు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికప్రజలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉట్నూర్ నుండి హైదరాబాద్ కు బస్సులు ప్రారంభం



ఖానాపూర్ నియోజకవర్గం
(జన సముద్రం న్యూస్) జూలై 16

ఉట్నూర్ ఆర్టీసీ బస్ డిపో నుండి హైదరాబాద్ కు మంగళవారం నుంచి బస్సులు ప్రారంభిస్తున్నట్లు మేనేజర్ కల్పన తెలిపారు ఉదయం 6 గంటలకు 11 గంటలకు సూపర్ లగ్జరీ బస్సులు నడుస్తాయని ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కల్పనా గారు సూచించారు.

# ప్రణవ్ బాబు నీ కలిసిన లస్మక్కపల్లె గ్రామ కాంగ్రెస్ నాయకులు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:
వీణవంక మండలం లోని లస్మక్కపల్లి గ్రామంలో పలు సమస్యలుపరిష్కరించాలని మంగళవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు కు విజ్ఞప్తి చేశారు. సీసీ రోడ్లు,వీధిలైట్స్, గ్రామంలో మురికి కాల్వల సమస్య గురించి చర్చించడం జరిగింది.
గ్రామంలో కొందరి పెన్షన్ గురించి, కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల గురించి చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంలో దాసారపు ప్రభుదాస్, మద్దుల ప్రశాంత్, దాసారపు రాకేష్,దాసారపుఇసాక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గాగిరెడ్డిపల్లెలో హైన దాడిలో ఆవు మృతి.. 25వేల ఆవు మృతితో రోదించిన యువ రైతు...



చిగురుమామిడి(జనసముద్రం)

మండలంలోని గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన దెవునూరి వెంకటేష్ అనే యువరైతు వ్యవసాయ పోలం వద్ద సోమవారం రాత్రి కట్టెసిన ఆవుపై హైన దాడి చేసి హతమర్చినట్లు బాధితుడు వెంకటేష్ రోదిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా రైతు వెంకటేశ్ మాట్లాడుతూ సోమవారం తెల్లవారు జామున పశువుల పాక వద్దకు వెళ్తుండగా హైనలు పారిపోతుండటాన్ని గమనించి వెళ్లి చూడగా ఆవును హతమర్చినట్లు చెప్పారు. దాదాపు 25వేల రూపాయాల విలువ చేసే ఆవు మృత్యువాత పడటంతో రైతు కుటుంబం కంటతడి పెట్టారు. బాధిత కుటుంబాన్ని గ్రామా తాజామాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్ పరామర్శించి ధైర్యం చెప్పారు. భాదిత యువ రైతు వెంకటేష్ ను ప్రభుత్వం అదుకునెలా ఆటవిశాఖ అధికారులు తీసుకోవాలని అధికారులను మాజీ సర్పంచ్ వెంకటేష్ కోరారు.

# మారుమూల గ్రామాలకు సైతం సంచార పశు ఆరోగ్య సేవా వైద్య సేవలను అందించాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి . జులై.16.

పాడి రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది. గుడివాడ పురపాల సంఘ ప్రాంగణంలోని సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాము. వాహనంలో ఉన్న ప్రత్యేకతలను వివరించిన పశుసంవర్ధక శాఖ వైద్యులు.. గుడివాడలో ఉండాల్సిన.
సంచార పశు ఆరోగ్య సేవ వాహనం - 2ను నందివాడ మండలంలో స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నారని.... ఎమ్మెల్యే రాము తెలిపిన అధికారులు.
ప్రాధాన్యత దృష్ట్యా ఒక వాహనాన్ని గుడ్లవల్లేరు మండలంలో స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేశామన్న అధికారులు.
నందివాడ మండలంలో పాయింట్ ఏర్పాటు చేస్తే అనేకమంది రైతు పాడి రైతులకు వైద్య సేవలను సకాలంలో అందించలేమన్న అధికారులు.
వైద్యుల వినతితో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాము...... గుడివాడలో స్టార్టింగ్ పాయింట్ కు అంగీకరించిన డైరెక్టర్. నిర్లక్ష్యానికి తావు లేకుండా పాడి రైతులకు సంచార పశు ఆరోగ్య వాహన సేవలు అందించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే రాము.

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్**

గుడివాడలో వాహన స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తే... నందివాడ మండలంతో పాటుగా, గుడివాడ మరియు రూరల్ ప్రాంత పాడి రైతులకు కూడా అందుబాటులో ఉంటుంది.
రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో వాహన సేవలు అందేలా చర్యలు తీసుకున్నాం.
పాడి రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది. గుడివాడ నియోజకవర్గంలో పాడి రైతుల శ్రేయస్సుకు కృషి చేస్తాను.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పశుసంవర్ధక శాఖ ఏడి నరసింహారావు, పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ హెచ్ జయంత్, డాక్టర్ లత శ్రీ, మున్సిపల్ కమిషనర్ సుబ్రహ్మణ్యం పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట ప్రతిష్టత్మాకంగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం




సముద్రం చిన్నంబావి /జులై 16

చిన్నంబావి మండలం పరిధిలోని గడ్డబస్వాపురం గ్రామపంచాయతీ నందు గల అంగన్వాడీ కేంద్రం సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ మాట - అంగన్వాడీ బాట కాయక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం అంగన్వాడీలో నూతన విద్యా విధానం ద్వారా నర్సరీ విద్యా బోధన అంగన్వాడీలను ప్రతిష్టం చేయటం కోసం లబ్దిదారులను ఎనోల్మెంట్ పెంచటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతేక్య కార్యక్రమాన్ని జులై 15నుంచి 20తారీకు వరకు వివిధ రకాలుగా లభిదారులను కాలసుకొని అంగన్వాడీ కార్యక్రమాన్ని చెప్పటింది. అంతేకాకుండా త్వరలో ప్రీ స్కూల్ పిల్లలకు ప్రభుత్వం యూనిఫామ్స్ అంచించడం నర్సరీ నుండి ఇంగ్లీష్ విద్యా విదనాన్ని అమలు చేయడం డోర్ టు డోర్ మొదలగు కార్యక్రమాలను నిరద్దెశించింది. అందులో భాగంగా ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రంలో అంగన్వాడీ టీచర్ వెనమ్మ మరియి పంచాయతీ సెక్రెటరీ రమేష్ రెడ్డి, ఆయా పుస్పావతి గ్రామ పెద్దలు పాఠశాల పిల్లలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సమాజం లయన్స్ క్లబ్ వైపు చూస్తుంది

- సమాజంలోని పేదవారి అవసరాలు తీర్చడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం
- లయన్స్ క్లబ్లో పని చేయడం నా పూర్వజన్మ సుకృతం
- పేదవారి ముంగిటకి సేవా కార్యక్రమాలు తీసుకెళ్తా
- లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ



జనసముద్రం దేవరకొండప్రతినిధి జులై :16
లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజు కోటి రూపాయల తో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని లయన్ అమరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయించి మాట్లాడుతూ 2025 లక్ష్యంగా కోటి 15 లక్షల మంది ని లయన్స్ క్లబ్లో చేర్చుకోవడానికి ముందుకు వెళుతుందని తెలిపారు. పేదవారి యొక్క ఆకలిని అవసరాలను గుర్తించి వారి వద్దకు వెళ్లి సేవ చేసే ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ అన్నారు ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ సెక్రటరీ సముద్రాల ప్రభాకర్ ట్రెజరర్ చిలుకూరి నిరంజన్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పేదవారిని గుర్తించి వారి ముంగిటకు వెళ్లి సేవా కార్యక్రమాలు నిర్వహించడం కోసం లైన్స్ క్లబ్ పనిచేస్తుందని తెలిపారు విద్యా వైద్యం ఆరోగ్యంతో పాటు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించిఅత్యధికంగా దేవరకొండ నియోజకవర్గం లో కంటి శాస్త్ర చికిత్సలు చేయించిన సంస్థ లైన్స్ క్లబ్ అని పేర్కొన్నారు ప్రెసిడెంట్ లయన్ వస్కుల సత్యనారాయణ లయన్స్ క్లబ్ లో రావడం తనకు పూర్వజన్మ సుకృతమని తెలిపారు. తాను ఏడాది కాలంలో అత్యంత గొప్ప కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. సమాజం లయన్స్ క్లబ్ వైపు చూస్తుందని వారి నమ్మకానికి వమ్ము చేయకుండా తన పివిస్టి లతో కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారని పేర్కొన్నారు. ఆ తరహాలో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లయన్స్ లయన్ తీగల మోహన్ రావు , ప్రమాణస్వీకార అధికారులు లయన్ అమరేందర్ రెడ్డి, కె వి ప్రసాద్ ,ఎన్ మోహన్ రెడ్డి , జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, సముద్రాల ధనంజయ, గాజుల రాజేష్ ,చీదెళ్ళ వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు, పగిడిమర్రి శ్రీనివాసులు, లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి 9 గంటలకు ఆఖరి బస్సు నడపాలి



జన్నారం మండలం విలేఖరి,
జనసముద్రం న్యూస్, జూలై 16

నిర్మల్ బస్ డిపో నుండి జన్నారం వరకు రాత్రి తొమ్మిది గంటలకు చివరి బస్సు నడపాలని ఐద్వా మహిళా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్ కోరారు. మంగళవారం సాయంత్రం ఆమె మాట్లాడుతూ జన్నారం మండలానికి చెందిన ప్రజలు, రోగులు వివిధ పనులు, వైద్యం కోసం ప్రతిరోజు నిర్మల్ జిల్లా కేంద్రానికి వెళుతుంటారన్నారు. అయితే తిరుగు ప్రయాణంలో రాత్రివేళ బస్సులు లేకపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని, నిర్మల్ డిపో నుండి రాత్రి 9 గంటలకు ఆఖరి బస్సును జన్నారం వరకు నడపాలని ఆమె కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఎన్నికలల్లో హామీ ఇచ్చిన నెల రోజులల్లోనే హామీని నిలబెట్టుకున్నందుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయీ బ్రాహ్మణ సంఘం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్జూలై 16 దెందులూరు: నాయీ బ్రాహ్మణులకు ద్వారకాతిరుమలలో కల్యాణ మండపం నిర్మాణానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎన్నికలలో హామీ ఇవ్వడం జరిగింది. ఎంపీ గారి సూచనల మేరకు గోపాలపురం ఎంఎల్ఏ శ్రీ మద్దిపాటి వెంకట రాజు గారు ద్వారా తిరుమల వెళ్లి నాయి బ్రాహ్మణులకు 50 సెంట్ల స్థలాన్ని కేటాయించడం జరిగింది.

అందుకు కృతజ్ఞతగా దెందులూరు నియోజకవర్గం, విజయరాయి గ్రామంలోని నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలు వద్ద ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే లు శ్రీ మద్దిపాటి వెంకట రాజు, శ్రీ చింతమనేని ప్రభాకర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏలూరు సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు, దెందులూరు నియోజకవర్గ నాయకులు కొప్పెర్ల దావీదు



తెలుగుదేశం పార్టీ నాయకులు గిరిబాబు, సత్యం, కృష్ణ, రాజు గంగరాజుల మాట్లాడుతూ ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చిన నెల రోజులల్లోనే హామీని నిలబెట్టుకున్నందుకు ఎంపీ, ఎంఎల్ఏ లకు దన్యవాదాలు తెలిపారు.

## మహిళా శక్తి కేంద్రం లో మహిళా చట్టాలపైన అవగాహన



జనసముద్రం : జూలై 16 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యలయంలో మంగళవారం రోజు ఏర్పాటు చేసిన మహిళా శక్తి కేంద్రం సమావేశంలో పెద్దపల్లి జిల్లా మహిళా సాధికరిత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా జెండర్ స్పెషలిస్ట్ సూచరిత,స్వప్నా,ఫైనాన్స్ లిటరసీ , సంధ్య మాట్లాడుతూ ,ఆడపిల్లల సంఖ్య రోజు రోజుకి తగ్గి పోతుందని, ఆడపిల్లల శాతం పెంచడానికి కేంద్ర ప్రబుత్వం, బేటీ బచావో బేటీ పడవో పతకం ఏర్పాటు చేసారని చెప్ప ఆడపిల్లల పట్ల చిన్న చూపు చూడకూడదని, ఆడపిల్లల మీద జరుగుతున్న లైంగిక దాడులను ఉద్దేశించి మాట్లాడుతూ,చిన్నపిల్లల కోసం ప్రత్యేకంగా ఫోక్సో చట్టం ఉన్నదని,అలాగేమహిళలాకోసం పోశ్ చట్టాలు ఉన్నాయని వీటన్నిటి మీద ప్రతి ఒక్క మహిళకు ఆవగాహన ఉండలనివివరించారు అలాగే మహిళా హెల్ప్ లైన్ నంబర్ల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ మిషన్ కొఆర్డినేటర్: మోనిక, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనసముద్రం పత్రిక కథనానికి స్పందన

### పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ట్రాన్స్ఫార్మర్ జనరేటర్ లోని చెట్లు గడ్డిని తొలగింపు

జనసముద్రం : జూలై 16 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలోని జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ లోని విచ్చలవిడిగా పెరిగిన గడ్డి , చెట్లు పొదల కారణంగా ( ఎలక్ట్రిసిటీ యాడ్ ) ఉన్న ప్రదేశంలో విపరీతంగా చెట్లు గడ్డి పొదలు పెరగడంతోసిబ్బందిఎవరుతొలగించకపోవడంతోవర్షాకాలం కావడంతో ఆ ప్రదేశంలో షార్ట్ సర్క్యూట్ , జనరేటర్ కాలిపోయే ప్రమాదం , ఐ డి ఓ ఎస్ బిల్డింగ్ కావడంతో అండర్ గ్రౌండ్ హెవీ కేబుల్ పాడైపోయే ప్రమాదం ఉందని, జనరేటర్ ఆపరేటర్ విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ జనరేటర్ దగ్గరికి వెళ్లి అందులో తిరుగుతూ ఎలా పనిచేస్తారని వాళ్లకు షార్ట్ సర్క్యూట్ జరిగితే బాధ్యులు ఎవరని ? తేదీ : 13 జూలై 2024 శనివారం



రోజు జనసముద్రం పత్రికలో వచ్చిన వార్తా కథనానికి స్పందించడంతోసమీకృతకలెక్టరేట్కార్యాలయంఆవరణలోని ట్రాన్స్ఫార్మర్ జనరేటర్(ఎలక్ట్రిసిటీయాడ్) లో సోమవారం రోజు గడ్డిని , చెట్లను , పొదలను పూర్తిగా తొలగించారు.

## భారీ అగ్నిప్రమాదానికి గురై నష్టపోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామారపు వెంకటేష్



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్,జూలై 16 : హుజురాబాద్ పట్టణంలో అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామారపు వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..

హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్తో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని 20 మంది చిరు వ్యాపారుల దుకాణాలు, అరటిపండ్ల బండ్లు,ఇతరసామాగ్రి పూర్తిగా మంటల్లో దగ్ధమయ్యాయని, రోజు వారి ఉపాధితో వారు జీవిస్తారని వారికి ప్రభుత్వం వెంటనే తక్షణ ఆర్థిక సహాయం అందివ్వాలని వెంకటేష్ డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాము, సాగర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ షాక్ కి గురై విద్యార్థి మృతి

ఏలూరు జిల్లా, పోలవరం మండలం ,
జన సముద్రంన్యూస్ జులై 16(ప్రతినిధి)

విద్యుత్ షాక్ కి గురై విద్యార్థి మృతి చెందిన సంఘటన పోలవరం మండల కేంద్రంలో పాత పోలవరం వద్ద మంగళవారం జరిగింది. పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాత పోలవరం గ్రామానికి చెందిన కోవేటి ప్రసాద్( 11) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఈరోజు స్కూల్ కి సెలవు కావడంతో స్నేహితులతో కలిసి పాండురంగస్వామి గుడి వైపు ఆడుకోవడానికి వెళ్ళగా.. అప్పటికే తెగిపడి వున్న విద్యుత్ తీగ తగలడం విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యార్థి తండ్రి పోసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ కొండ సత్యనారాయణ ని వివరణ కోరగా తెగిపడిన వైరు న్యూట్రల్ వైరని సాధారణ నేల మీద అయితే ఎలాంటి ప్రమాదం ఉండదని నెల తడిగా ఉండటం వలన విద్యుత్ ఘాతానికి గురైనట్లు ధ్రువీకరించారు. విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన బాలుడి కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున నష్టపరిహారం అందించేందుకు తగు



చర్యలు తీసుకుంటామని తెలిపారు .

## దారి వారి సొంత ఇష్టనుసారంగా రోడ్డు

- అక్రమ పార్కింగ్ కు నిలయంగా ఇండోర్ స్టేడియం, కలెక్టర్ కార్యాలయం ప్రధాన రహదారి...
- ఇష్టనుసారంగా రోడ్డు మార్జిన్లు ఆక్రమణ...
- రోడ్డుకి ఇరువైపులా ప్రైవేట్ స్కూల్ బస్సులు, కారులు...
- నిత్యం ఈ దారిపై రాకపోకలు సాగిస్తున్నా చర్యలు చేపట్టని అధికారులు...
- ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగుల, అవస్థలు...



జనసముద్రం న్యూస్

ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ జూలై 16 ఏలూరు టౌన్ ఏలూరు నగరంలో ఎక్కడ చూసినా అక్రమాలు పట్టించుకోని అధికారులు అదే ప్రాంతంలో ఎక్కడ చూసినా అక్రమాలు కొత్తగా వెలుగులోకి వస్తున్నవి జిల్లా అధికారులు కూడా మౌనమే జన సముద్రం కథనం పూర్తి వివరాలు

అది ఏలూరు ఇండోర్ స్టేడియం మెయిన్ గేటుకు వెళ్లే రహదారి. ఈ మార్గంలో పలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఉన్నాయి. నిత్యం జిల్లా కలెక్టర్, మండల అధికారులు,ఉద్యోగులు,రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రహదారికి ఇరువైపులా ప్రైవేటు విద్యా సంస్థల బస్సులు, వాహన యజమానులు అక్రమ పార్కింగ్చేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రతిరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 గంటల వరకు వాహనాలను నిలిపి ఉంచడంతో దారి కుచించుకుపోయితరచూప్రమాదాలుజరుగుతున్నాయి. నిత్యం ఈ మార్గంలో అధికారులు రాకపోకలు సాగిస్తున్నా వాహనాల అక్రమ పార్కింగ్ ను తొలగించే ప్రయత్నం చేయడం లేదు. దీంతో వాహన యజమానులు ఈ రహదారిని సొంత జాగీరులా మార్చుకున్నారు.

మధ్యలో ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని పార్కింగ్ జోన్ గా వినియోగించుకుంటున్నారు. అక్రమ పార్కింగ్ వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు ప్రధాన దారి కుచించుకుపోయింది. గతంలో ఇరుకుగా ఉన్న ఈ రహదారిని విస్తరణ చేపట్టారు. అక్రమ పార్కింగ్ వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. సామాన్య ప్రజలు, ఉద్యోగులు, వృద్ధులు, విద్యార్థులు, తీవ్ర అవస్థలు పడుతున్నారు. దారికి ఇరుకుగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

దీనికి తోడు రహదారిపై ఆవులు, కుక్కల సంచారంతో సమస్య తీవ్రంగా ఉంది. ద్విచక్ర వాహన చోదకులకు ఆవులు, కుక్కలు అడ్డువచ్చి అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. ఇక మద్యం తాగి వాహనాలు నడపడం, మైనర్లు, ట్రిపుల్ రైడింగ్ తో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

**ఇష్టనుసారంగా రోడ్డు మార్జిన్లు ఆక్రమణ**

ఇదేప్రాంతంలో గజంస్థలం కనపడిన అక్రమార్కులు ఆక్రమించేస్తున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రంథాలయం రిజిస్టర్ ఆఫీస్ ఈ మూడు కోడళ్ళు ఉన్న ప్రాంతం అక్రమాకులకు కల్పతరువుగా మారింది. రోడ్డు మార్జిన్ లను ఆక్రమించేసి చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆ దుకాణాలను పలువురికి వేలాది రూపాయలకు అద్దలికిస్తూకాసులుదండుకుంటున్నారు.

గత వైకాపా ప్రభుత్వంలో అనేకమంది అక్రమణలకు పాల్పడినట్లు తెలుస్తోంది. కొందరు పలుకుబడి ఉపయోగించి దర్జాగా అక్రమంగా చేస్తున్నారు. అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం గమనార్హం.. ఇప్పటికే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని, పోలీసులు, రవాణా శాఖ, అక్రమ పార్కింగ్ ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయండిడ్రగ్స్, గంజాయి, మారక ద్రవ్యాల బారి నుండి తెలుగు రాష్ట్రాల యువతను కాపాడండి

- ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఉమ్మడి రాష్ట్ర ప్రజల విజ్ఞప్తి.

జనసముద్రం జూలై 16 బ్యూరో చీఫ్. జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, పోస్ట్ గ్రాడ్యేట్స్ గా చదువులు పూర్తి చేసుకుని సంపాదన వైపు దృష్టి పెట్టాల్సిన నేటి యువతరం హంగు ,ఆర్భాటాల మోజులో పడుతూ అభివృద్ధి పదం వైపు పయనించాల్సిన నేటి యువత గంజాయి, డ్రగ్స్ మొదలగు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతు పబ్ కల్చర్ వైపు పరుగులు తీస్తుండటంతో తమ పిల్లలభవిష్యత్తుఅగమ్యగోచరంగామారుతుండడంతో తల్లితండ్రులు ఆవేదన చెందుతున్నారు.

కొద్దిమంది స్వార్థపరులు తమ స్వలాభం కోసం విదేశీ శక్తులతో కుమ్మక్కై గంజాయి, డ్రగ్స్ మొదలగు మత్తు పదార్థాలను ఉభయ తెలుగు రాష్ట్రాలలో దొరికే విధంగా రహస్య వ్యూహాలను రూపొందించుకున్నారు.

గంజాయి,డ్రగ్స్, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు మొదల గుమత్తు పదార్థాలతోj పంజాబ్ లో యువతను నిర్వీర్యంచేసి ఆ రాష్ట్రాన్ని ఉడతా ,,డ్రగ్స్,, పంజాబ్.గా ప్రచారం జరిగేలా పంజాబ్ కు పూడ్చలేని అన్యాయం చేశారు డ్రగ్స్ స్మగ్లర్లు.

ఇది ఇలా ఉండగా పంజాబ్ ను తీవ్రంగా నష్టపరిచిన దుష్టస్మగ్లర్ల కన్ను ఇప్పుడుఉభయ తెలుగు రాష్ట్రాలపై పడింది.

వివిధమార్గాల ద్వారాపాన్ షాపులు, బెల్ట్ షాపులు ఇంకా అనేక చోట్ల అనేక రూపాలలోడ్రగ్స్ దొరికే విధంగా స్మగ్లర్లు పనిచేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది,.

గంజాయి, డ్రగ్స్ భూతాలను అరికట్టాలంటే, రాజధాని కోసంసుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించినఅమరావతిమహిళలపోరాటం మహిళలకు మంచి గుర్తింపును తెచ్చింది.

గంజాయి, డ్రగ్స్, మొదలగు విష కారకాలైన మత్తు పదార్థాలను అరికట్టి డ్రగ్స్ స్మగ్లర్లను అణిచివేయాలంటే అమరావతి మహిళల పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని,యువ మహిళ అధికారులతో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న స్మగ్లర్ల భరతం పట్టిపెడదారి పడుతున్న యువతరానికి మేలు చేసే అవకాశం దొరుకుతుంది.

ఈ ప్రత్యేక విభాగానికి స్పెషల్ పవర్స్ తో పాటు విశేష అధికారాలు ఇచ్చినట్లయితే, డ్రగ్స్ రాష్ట్రాలుగా మా రేప్రమాదం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాలను కాపాడుకోవచ్చును.

గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల ప్రభావం తో యువత పెడదారి పట్టకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలముఖ్యమం త్రులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఉమ్మడి రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# తిరుమల ఆలయ గౌరవాన్ని భక్తులను చిన్నచూపు చూసిన యూ ట్యూబర్లు అరెస్టు

♦భక్తుల మనోభావాలను దెబ్బతీయడం.. వాళ్లని చులకన మార్గంలో చూడడం...!
♦ఇటువంటి గలీజ్ పనులు చేసి... వాటి పేరు ప్రాంక్.. యూట్యూబర్స్ అని చెప్పడం...
♦తిరుమల భక్తుల మనోభావాలను దెబ్బతీయడం.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్
జూలై 16 జనసముద్రం న్యూస్

తిరుమల :శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా తిరుమల సర్వదర్శనం క్యూలైన్లో ప్రాంక్ వీడియోలుచేసినతమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన యూట్యూ బర్ వి. వైకుంఠవాసన్ (వీవీవాసన్), ఇతని స్నేహితుడు గోవిందరాజ



రామస్వామిని తిరుమల టూటౌన్ పోలీసులు సోమ వారం అరెస్టు చేశారు.
వీడియోలు ఇటీవల సామాజిక మాధ్య మాల్లో వైరల్ కావడం, భక్తుల నుంచి పెద్దఎత్తున అభ్యంతరం వ్యక్తం కావడం తెలిసిందే. ఆలయ గౌరవానికి భంగం కలిగిం చడం, భక్తుల మనోభావాలు దెబ్బతీయడం,శాంతిభద్రతలసమస్యకుకారణమవడ ం వంటివాటిపై తితిదే ఐటీలోని సైబర్ సెక్యూరిటీ విభాగం అధికారి తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీఐ సత్యనారాయణ నిందితులను అరెస్ట్ చేశారు.
వారినితిరుమలకుతీసుకువచ్చాక పూర్తిగా విచారించి వీడియో చేయడానికి గల కారణాలు, అసలు ఉద్దేశాలను తెలుసుకుని అందుకు అనుగుణంగా మరిన్ని సెక్షన్లు జోడించి నిందితులను కఠినంగ శిక్షించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

# నేడు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి జీవనజ్యోతి ఆనంద-నిలయం ప్రత్యేక పరిశీలన







రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్, జులై 16. ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం,,ఓబులువారిపల్లిమండలం,అప్పారావు సర్కిల్, కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా పరిసరాలను పరిశీలించనున్నారు. వారు దాదాపు నెలరోజులుగా దూర ప్రాంతాలలో ఉంటూ వారంలో ఒక్కరోజు మాత్రమే ప్రతి బుధవారము జీవనజ్యోతి ఆనంద నిలయము నందు అందుబాటులో ఉంటారని వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.
వివరాలలో వెళితే ఎంతోమంది ఆకలి తీరుస్తున్న జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి నా అనే వారు లేని పేద పిల్లలను నా అనే వారు ఉండని, పట్టించుకోని పెద్దవారిని అలాగే ఎలాంటి వృద్ధాప్య పింఛనుకు నోచుకోని వృద్ధులను, ఎలాంటి ఆధారం లేని బాల బాలికలను, అలాగే దివ్యాంగ పింఛన్ అందని ఎలాంటి ఆధారం లేని పెన్షన్ పొందని దివ్యాంగులను అనగా వికలాంగులను అక్కున చేర్చుకుంటూ ఆకలి తీరుస్తున్న ప్రత్యేక దైవ స్వరూపం అన్నపూర్ణ దేవిపుత్రుడై అందరి ఆకలి తీరుస్తున్న గొప్ప మనసున్న సుబ్రహ్మణ్యం స్వామి నేడు ఆనంద నిలయములో పరిసరాలను పరిశీలించి అవసర నిమిత్తం పరిసరాలను శుభ్రం చేయుటకు ప్రత్యేకంగా బయటి వారికి పని కల్పించనున్నారు. ఉదయం 11 గంటల నుండి రాత్రి 6 గంటల వరకు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఎన్నో కార్యక్రమాలలో పాల్గొననున్నారు
ఎంతోమంది పేదవారు చిరు వ్యాపారులు ఆ ప్రాంతాలలో వ్యాపారాలు చేసుకునేవారు కూలి పనులు చేసుకునేవారు పాదచారులు ఇలాగే ఎంతోమంది వర్గం వర్ణం ప్రాంతం తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఎంతో మంది ఆకలి తీరుస్తూ ఒక టైమ్ అంటూ లేకుండా 24 గంటలు నిత్య అన్నదానంగా భోజనంకొరకు వచ్చేవారిని ఎలాంటి పరిస్థితుల్లోనూ లేదు అన్న మాట లేకుండా 24 గంటలు అన్నదానం చేస్తూ ఒక నెలకు దాదాపు ఒక లక్ష 20 వేల రూపాయలు శాశ్విత నిత్య అన్నదానం నకు ఖర్చు అవుతున్నదని ఖర్చులకు వెనుకాడకుండా 24 గంటలు అన్నదానం జరిపిస్తూ ఎంతోమంది ఆకలి తీరుస్తున్న గొప్ప మనసున్న నేటి తరం అన్నపూర్ణేశ్వరి దేవి పుత్రుడుగా, డొక్కా .సీతమ్మ ఆదర్శంగా, ఆకలి తీరుస్తూ మదర్ థెరిసాల చిన్నారులకు విద్యాబుద్ధులను సమకూరుస్తూ విద్యాలయంలో చేర్పిస్తూ, స్వామి వివేకానంద స్ఫూర్తితో గొప్ప మనసుతో శాంత స్వభావుడిగా నేడు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి అందుబాటులో ఉండనున్నారు
జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ లోకేష్ బాబు కార్యక్రమాలలోపాల్గొంటారని చరవాణి మాధ్యమాల పబ్లిసిటీ అడ్వైజర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# మండల అధికారులకు ఎమ్మెల్యే తాటిపర్తి హెచ్చరిక

♦సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి.
♦అధికారులు..వైసిపి వారిపై వివక్ష తగదు.




జన సముద్రం న్యూస్,జులై16 పుల్లల చెరువు. మండలంలోని అధికారులు వైసిపి కి చెందిన చిన్న ఉద్యోగుల పై వివక్ష తగదని,ఇప్పటినుండి వివక్ష చూపితే చర్యలు తీసుకుంటామని ఎర్రగొండపాలెం శాసనసభ్యులుతాటిపర్తి.చంద్రశేఖర్ హెచ్చరించారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంపిపి కందుల.వెంకటయ్య అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, మండలంలోని అధికారులు తమ పార్టీకి చెందిన చిన్న ఉద్యోగులు,డీలర్ల ను ఫోన్లు చేసి రాజీనామాలు నే చేయాలని లెదుకుంటే వారిపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని,ఇది మంచి పద్ధతి కాదన్నారు. వారు స్వచ్ఛందంగా రాజీ నామా తప్ప,వారిపై ఒత్తిడి తెచ్చి బెదిరించి రాజీ నామా చేయించడం చట్ట విరుద్ధమన్నారు.కొన్ని ఏండ్ల నుండి పని చేస్తూ కుటుంబ పోషణ కోసమే పనిచేస్తున్న పేదల పై వివక్ష చూపవద్దని ఆయన ఆయన అన్నారు. అధికారులు పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయాలన్నారుఇప్పటి నుండయినా అధికారులుబెదిరింపులు మానుకోవాలన్నారు.పుల్లల చెరువులో ప్రధాన రోడ్డుకు జలజీవన్ ద్వారా పైప్ లైన్ వేయలేదని,కొన్ని వీధులలో పైప్ లు వేసినా నీటి సరఫరా జరగలేదని ఎంపిటిసి రాములు ప్రశ్నించగా,పైప్ లైన్ వేసి నీరందేందుకు కాంట్రాక్టర్ తో మాట్లాడతానని ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీకాంత్ తెలిపారు.పాఠశాలలకు సకాలంలోనే స్టూడెంట్స్ కిట్స్,టెక్స్ట్,నోట్పుస్తకాలనుఅందించామన్నారు.మండలంలో పాఠశాలల్లో కొరత తీవ్రంగావుందని,35 ఎస్.జి.టి,హైస్కూళ్లల్లో 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.టెంపర్వారిగావాలంటీర్లనియామకం జరిగితే కొంతమేర సమస్య తీరుతుందన్నారు. ప్రస్తుతంసీజనల్వ్యాధులుడయోరియా,డెంగీ,మలేరియా వ్యాధులు సంక్రమించే అవకాశముందన్నారు. మండలం లో 11 హెల్త్ క్లినిక్ లున్నాయని ప్రభుత్వ వైద్యాధికారి లక్ష్మీ నరసింహస్వామి తెలిపారు. డిమాండ్ వేయించి మండలంలో ఉపాధి పనులు ప్రారంభిస్తామనిఏపీవోశ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలో81అంగన్వాడీకేంద్రాలు ఉన్నాయని ,కేంద్రాలద్వారాగర్భవతులు,బాలింతలకుపౌష్టికాహారం,పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ఎర్రగొండపాలెం సీడీపీవో పద్మావతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల.వెంకటయ్య,వైస్ ఎంపిపికోట్ల.నరసమ్మ,జడ్పిటిసివాగ్యానాయక్,ఎంపిడివో విలియమ్స్,తహసీల్దార్ శ్రీనివాసులు, వివిధశాఖల అధికారులు, పంచాయతీకార్యదర్శులు, ఐసిడిఎస్సూపర్వైజర్స్సుజాత&శివలక్ష్మి,సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్టంలో సంక్షేమం, జూలకంటి బ్రహ్మారెడ్డి తోనే మాచర్ల అభివృద్ధి సాధ్యం: ఎస్సీ యూత్ అధ్యక్షుడు ఆలేటి దాసు

జనసముద్రంన్యూస్, జులై 16,
పల్నాడు జిల్లా, మాచర్ల.



సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించి, నెలరోజులు పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ, సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమని మాచర్ల పట్టణ చెన్నకేశవ నగర్ కాలనీ ఎస్సీ యూత్ అధ్యక్షుడు ఆలేటి దాసు పేర్కొన్నారు. చంద్రబాబు అధికారం చేపట్టాక వృద్ధులకు 4000 పెన్షన్ పెంచడం, ఇసుకను ఫ్రీగా అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేయడం, కూటమి ప్రభుత్వానికి సాధ్యమైందని అన్నారు.
తమ నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నిబద్ధత కలిగిన వ్యక్తి అని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని అన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ యూత్ క్రిస్టియన్ చర్చిల నిమిత్తం కట్టుకొనుటకు స్థలం ఉన్న, నిర్మాణం చేసుకోలేని పరిస్థితులలో ఎన్నో సంఘాలు ఉన్నాయి, అటువంటి వారి మీద దయవుంచి చర్చిలు కట్టుకొనుటకు మాకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ని కోరుతున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వం ద్వారా చర్చిలకు నిధులు ఏర్పాటు చేపించగలరని కోరుతున్నామని, అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ నగర్ కాలనీ టిడిపి ఎస్సీ యూత్ ప్రెసిడెంట్ ఆలేటి దాసు, నార్ల రాములు, జగన్నాథం రమేష్, షేక్ సైదులు, షేక్ నజీర్, మాణిక్యరావు, వెంకటపతి, శ్రీను, ఫాతిమా, సారమ్మ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# 28వ వార్డు లో చెత్త క్లీన్



జనసముద్రంన్యూస్, జులై 16,
పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి , పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలో 28వ వార్డులో సైడ్ కాలువలో చెత్త పేర్కొనిపోయి నీరు రోడ్లపై రావడం జరుగుతుంది , మున్సిపాలిటీ వారి సహాయంతో ఆ సమస్య పరిష్కరించడం జరిగింది.

9494184136

# మద్దిమడుగు ఆంజినేయ స్వామి ని దర్శించుకున్న కటికల



జనసముద్రంన్యూస్, జులై 16,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.

కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ముదిరాజ్ మద్దిమడుగు లోని శ్రీ ఆంజనేయ స్వామి ని దర్శించుకొని తలనీలాలు సమర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కటికల బాలకృష్ణ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన తాళ్లపల్లి సర్పంచ్

జనసముద్రంన్యూస్, జులై 13,
పల్నాడు జిల్లా, మాచర్ల మండలం,రూరల్.



తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సోమవారం తనిఖీ చేసి అక్కడి సమస్యల ను అడిగి తెలుసుకుని అనంతరం అక్కడ అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించడం జరిగింది. అలాగే ఒక బాబుకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. అలాగే ఎత్తిపోతల్లో జరుగు తొలి ఏకాదశి తిరునాళ్ళ ఏర్పాట్ల గురించి అధికారులు ఆలయ పూజారులతో చర్చించి భక్తులకు అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి గ్రామం పంచాయతీ సెక్రెటరీ వెంకట్రామయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామాంజనేయ నాయక్, ఈవో సాంబయ్య ,గ్రామ నాయకులు బట్టి సత్యనారాయణ, నాలో అమర నాగేశ్వరరావు,చింతకాయల ఆంజనేయులు, కోరబోయిన రామారావు,వెంకటేష్నాయక్,పగడాలనాగకోటేశ్వరరావు, పసుపులేటిభానుసంతోష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుశాంతి బాయి డిమాండ్




జనసముద్రంన్యూస్, జులై 16, పల్నాడు జిల్లా,మాచర్ల.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సాంబేలు శాంతి బాయి డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఉద్యోగుల భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూపాత పెన్షన్ విధానం అమలయ్యేంతవరకు ఉద్యోగుల ఉద్యమం ఆగదని హెచ్చరించారు. నూతన ప్రభుత్వం ఉద్యోగుల యెడల సానుకూలంగా స్పందించి, తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. నాలుగులక్షలపైచిలుకు ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఓ పి ఎస్ అమలు కోసం ఎదురు చూస్తున్నారని, త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ఏపీసీపీస్ఇఏ అధ్యక్షులు బాజీ పఠాన్ , కార్యదర్శి జహీర్ అబ్బాస్, మురళి,గోపి వివిధ జిల్లాల సంఘనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కుడికాలువకు నీటి విడుదల

జనసముద్రంన్యూస్, జులై 16,
పల్నాడు జిల్లా, నాగార్జునసాగర్.



నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువకు బుధవారం త్రాగునీటి అవసరాల నిమిత్తం ఉదయం నీటిని విడుదల చేయనున్నట్లు మాచర్ల ఓ అండ్ ఎం ఈ ఈ శ్రీహరి మంగళవారంతెలిపారు.కుడికాలవపరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల,ప్రకాశం జిల్లాలకు ఈ నీటి విడుదల కొనసాగుతుందన్నారు మొత్తం 4.5 టీఎంసీల నీరు రోజుకి 5500 క్యూసెక్కుల చొప్పున 9 రోజుల పాటు విడుదల చేయనున్నట్లు తెలిపారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఈఈ శంకరయ్య పర్యవేక్షణలో నీటి విడుదల కొనసాగుతుందన్నారు.

# కర్నూలు డి.ఎఫ్.సి.యస్ చైర్మన్ గా బిఎస్ నవీన్ కుమార్



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు,జులై 16, : కర్నూలు జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్ష స్థానానికి కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఎన్నికల అధికారి డి.పామన్న మత్స్యశాఖ ఐ ఎఫ్ టి సి కార్యాలయం నందు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో బిఎస్ నవీన్ కుమార్ జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ బి ఎస్. నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహించిన ఎన్నికల అధికారి గారికి అలాగే మత్స్యశాఖ అధికారులకు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పించి పర్యవేక్షించిన టూ టౌన్ పోలీస్ వారికి మరియు మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు పెద్ద వీరేష్,డైరెక్టర్లు భాస్కర్, మల్లీశ్వరుడు, నాగశేషులు, పోతుల శేఖర్, వెంకటేశ్వర్లు, నగేష్, మద్దిలేటి ఇందుకు సహకరించిన మత్య సహకార సంఘం అధ్యక్షులు గూడూరు శ్రీనివాసులు గారికి హృదయపూర్వకధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కర్నూలు మత్స్యశాఖ ఉపసంచాలకులు శ్యామలమ్మ , ఎఫ్డిఓ స్వర్ణలత, పామన్న బాలరాజు మరియుమత్స్యశాఖ సిబ్బంది మరియు పోలీస్అధికారులు బిఎస్ నవీన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాచర్ల పట్టణం లోని మున్సిపాలిటీ పంప్ ఫిల్టర్ రిపేర్ పరిశీలించిన కొమెర దుర్గారావు



జనసముద్రంన్యూస్, జులై 16, పల్నాడు జిల్లా, మాచర్ల: మాచర్ల పట్టణం మున్సిపాలిటీ లో ఉన్న పంప్ హౌస్ లో పుంపు ఫిల్టర్ చెడు పోవడం జరిగింది. కావున మాచర్ల పట్టణం లో నివసిస్తున్న ప్రజలకు నీరు సరిగ్గా అందకపోవడం వలన వారు ఎంతో ఇబ్బందికారముగా నివసిస్తున్నారు. విషయం తెలుసుకున్న మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు మున్సిపాలిటీ లో ఉన్న పుంపు హౌస్ వద్దకు వెళ్లి దానిని పరిశీలించి మున్సిపాలిటీ కమీషనర్ మరియు డిఈ ,ఏఈ తో మాట్లాడి ప్రజలుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నీటిని సక్రమంగా అందజేస్తాము అని చెప్పడం జరిగింది.

# 30 శాతం సబ్సిడీ పై కందుల పంపిణీ:పి. నిర్మలా దేవి.

**జనసముద్రం న్యూస్,జులై 16 పుల్లల చెరువు.**
30 శాతం సబ్సిడీపై కందుల ను పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖాధికారి పి.నిర్మలా దేవి తెలిపారు.ఎల్ఆర్.జి 52 రకం ఒక కిలో 139.80 రూపాయలు కాగా ,30 శాతం సబ్సిడీ పై 97.06 రూపాయలు చెల్లించాలని ఆమె తెలిపారు.కందులు కావలసిన రైతులు ఆధార్ కార్డు,పాస్ పుస్తకం తీసుకొని తమగ్రామాలలోని గ్రామ వ్యవసాయ సహాయకుల ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram